Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10

బుధవారం, జూన్ 18, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## మన పర్యాటకులకు సైప్రస్ మంచి ప్రదేశం: మోడీ



సైప్రస్ కు భారత్ అత్యంత విశ్వసనీయ దేశమని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తెలిపారు. మన పర్యాటకులకు సైప్రస్ మంచి ప్రదేశం అని అన్నారు. సైప్రస్ దేశం నుంచి ప్రధాని మీడియాతో మాట్లాడుతూ..సైప్రస్ కు యూరోపియన్ యూనియన్ అధ్యక్ష పదవి అవకాశం రావడంపై భారత్ తరపున శు భాకాంక్షలు తెలియజేశారు. సైప్రస్ నాయకత్వంలో యూరోపియన్ మరింత మెరుగైన సంబంధాలు ఏర్పడతాయని, భద్రతా మండలిలో భారత్ కు శాశ్వత సభ్యత్వం కోసం సైప్రస్ యూరోపియన్ యూనియన్ మద్దతు ఇస్తుందని ఆశిస్తున్నామన్నారు. సైప్రస్ పర్యటన సరికొత్త అధ్యాయం లిఖించేందుకు సువర్ణావకాశం అని మోడీ చెప్పారు.

# నాలుగుచోట్ల ఆధునిక గోశాలలు

### వేములవాడ, యాదగిరిగుట్ట, ఎనికేపల్లి, పశుసంవర్ధక వర్శిటీలో అత్యాధునిక గోశాలల నిర్మాణం

- వేములవాడలో వంద ఎకరాలకు తక్కువ కాకుండా గోశాల
- రాష్ట్రంలో గోరక్షణకు సమగ్ర పాలసీ అధ్యయనానికి ముగ్గురు అధికారులతో కమిటీ
- కమిటీ సభ్యులుగా సబ్యసాచి ఘోష్, శైలజారామయ్యర్, రఘునందన్‌రావు
- సమీక్షా సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి సిఎంకు గో సంరక్షణ అప్రోచ్ పేపర్



హైదరాబాద్: రాష్ట్రంలోగో సం రక్షణకు సమగ్ర విధానం రూపొందించాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం వివిధ రాష్ట్రాల్లోని విధానాల అధ్యయనానికి ముగ్గురు అధికారులతో ఒక కమిటీని సిఎం నియమించారు. పశు సంవర్ధక శాఖ ప్ర త్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్య ర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రా వులతో కూడిన కమిటీ ఈ విషయంలో లోతైన అధ్యయనం చేయాలని సిఎం ఆదేశించారు. రా ష్ట్రంలో గో సంరక్షణపై సిఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సాయంత్రం తన నివాసంలో సమీక్ష ని ర్వహించారు. మన సంస్కృతిలో గోవులకు ఉ న్న ప్రాధాన్యం, భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకోవడంతో పాటు గోవుల సంరక్షణే ప్రధానంగా విధానాల రూపకల్పన ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. భక్తులు గోశాలలకు పెద్ద సంఖ్యలో గోవులు దానం చేస్తున్నారని,

(మిగతా 2వ పేజీలో)



## ఫోన్, ల్యాప్‌టాప్ ఇవ్వాల్సిన అవసరం లేదు

- ప్రభుత్వ లావాదేవీలకు సంబంధించి ఎలాంటి కోర్టు తీర్పులు లేవు
- గతంలో హైకోర్టు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను కేటీఆర్‌కు వివరించిన న్యాయవాదులు
- ఫార్ములా-ఈ కేసు విచారణ తీరుపై న్యాయవాదులతో చర్చించిన కేటీఆర్

హైదరాబాద్: ఫార్ములా–ఈ కేసు విచారణ సందర్భంగా మొబైల్ ఫోన్లతోపాటు ల్యాప్‌టాప్ ఇవ్వాల ని ఏసీబీ కోరడంపై తన న్యాయవాదులతో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని

(మిగతా 2వ పేజీలో)



## మావోయిస్టుల ముసుగేసి.. ఫోన్లు ట్యాప్ చేసి!

- ట్యాపింగ్‌కు మావోయిస్టుల పేరు వాడుకున్న ప్రభాకర్‌రావు టీమ్
- 2023 నవంబర్‌లో ఒకే రోజు 600 ఫోన్లు ట్యాపింగ్
- సిట్‌కు వాంగ్మూలం ఇచ్చిన పీసీసీ చీఫ్, రాజ్యసభ ఎంపీ
- నేడు పలువురు బీజేపీ నాయకులు, వ్యాపారుల వాంగ్మూలం
- బుధవారం నాలుగోసారి విచారణకు టి.ప్రభాకర్‌రావు
- ట్యాపింగ్‌కు కేసీఆర్, కేటీఆర్‌లే సూత్రధారులు: మహేశ్‌కుమార్‌గౌడ్

## మూడెకరాల రైతులకు భరోసా





## బీజాపూర్‌లో ముగ్గురిని చంపిన నక్సల్స్

బీజాపూర్ : ఛత్తీస్‌గఢ్ లోని బీజాపూర్ లోని పెద్ద కోర్మా గ్రామంలో మంగళవారం సా యంత్రం ముగ్గురు గ్రామస్థులను గొంతుకోసి హతమార్చారు. ఈ సంఘటనతో గ్రామంలో భయానక వాతావరణం నెలకొంది. గ్రామస్థులను తాళ్లతో కట్టి చంపారని పోలీస్ వర్గాలు తెలిపాయి. గ్రామస్థుల్లో భయం కలిగించేందు కు ఈ పెరికిచర్య చేపట్టారని పోలీసులు పేర్కొన్నారు. ఈ సంఘటన తరువాత గ్రామంలో భ ద్రతా బలగాలు మోహరించి భద్రతను పెం చాయి. ఈ దారుణానికి పాల్పడిన వారిని గుర్తించేందుకు గాలింపు చర్యలు చేపట్టారు.





## ఖమేనీ ఎక్కడ నక్కాడో మాకు తెలుసు

- ప్రస్తుతానికి ఆయనను చంపాలనుకోవడం లేదు
- ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక
- మరింత తీవ్రమైన ఇరాన్‌ఇజ్రాయెల్ యుద్ధం
- ఇజ్రాయెల్ దాడిలో ఖమేనీ సన్నిహితుడు అలీషన్మాదీ హతం
- ఇజ్రాయెల్ గూఢచార విభాగం మొస్సాద్ కేంద్ర కార్యాలయంపై ఇరాన్ క్షిపణుల వర్షం
- డ్రోన్ల తయారీ కేంద్రానికి భారీ నష్టం
- రెండు ఇరాన్ ఎఫ్14 యుద్ధవిమానాలు భస్మీపటలం
- పలు దేశాల గగనతలాలు మూసివేత
- ఎయిర్‌పోర్టుల్లో వేలాదిమంది పడిగాపులు
- యుద్ధం ముగియాలి : జి7
- ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్

## బనకచర్లపై అఖిలపక్షం



- సచివాలయంలో ఎంపిల సమావేశం
- హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్
- కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకూ ఆహ్వానం
- అన్ని పార్టీల లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు మంత్రి ఉత్తమ్ లేఖలు
- బనకచర్లను వ్యతిరేకిస్తూ కేంద్రానికి రాసిన లేఖలను జత చేసిన మంత్రి
- పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్న మంత్రి ఉత్తమ్

2లో

## కిషన్‌రెడ్డీ జీ..నాకు అప్పాయింట్‌మెంట్ ఇవ్వండి: రాజాసింగ్



హైదరాబాద్: ఏదో ఒక వివాదాస్పద ప్రకటన చేస్తూ వార్తల్లో నిలిచే గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆకస్మికంగా చేసిన ప్రకటన చర్చనీయాంశంగా మారింది. కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డితో వ్యక్తిగతంగా సమావేశమయ్యేందుకు తనకు అవకాశం ఇవ్వాలని, కొన్ని సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లాలని భావిస్తున్నట్లు రాజాసింగ్ మంగళవారం తెలిపారు. వ్యక్తిగతంగా

(మిగతా 2వ పేజీలో)

# మావోయిస్టుల ముసుగేసి.. ఫోన్లు ట్యాప్‌చేసి!

**ట్యాపింగ్‌కు మావోయిస్టుల పేరు వాడుకున్న ప్రభాకర్‌రావు టీమ్**

**2023 నవంబర్‌లో ఒకే రోజు 600 ఫోన్లు ట్యాపింగ్**

**సిట్‌కు వాంగ్మూలం ఇచ్చిన పీసీసీ చీఫ్, రాజ్యసభ ఎంపీ**

**నేడు పలువురు బీజేపీ నాయకులు, వ్యాపారుల వాంగ్మూలం**

**బుధవారం నాలుగోసారి విచారణకు టి.ప్రభాకర్‌రావు**

**ట్యాపింగ్‌కు కేసీఆర్, కేటీఆర్‌లే సూత్రధారులు: మహేశ్‌కుమార్‌గౌడ్**



హైదరాబాద్: తెలంగాణ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) కేంద్రంగా జరిగిన అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసులో కొత్తకొత్త విష యాలు బయటకు వస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీల నేతలతో పాటు టార్గెట్ చేసిన బడా వ్యాపారులు, ప్రముఖుల ఫోన్లను ట్యాప్ చేయ డానికి నాటి ఎస్ఐబీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు టీమ్.. వారందరికీ మావోయిస్టుల ముసుగు వేసినట్లు తేలింది. కొందరి ఫోన్ నంబర్లు మావోయిస్టులవి అని, మరికొందరివి వారి సానుభూతిపరులవి అని, ఇంకొందరు మావో యిస్టులకు సహకరిస్తున్నారనే అనుమానాలు అంటూ ట్యాపింగ్‌కు అనుమతి పొందారు. ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సిట్ అధికారులు ఆ విషయాన్ని గుర్తించి.. ప్రభాకర్‌రావు టీమ్ ఎవరి ఫోన్లను ట్యాప్ చేసిందో, వారందరినీ బాధితుల జాబితాలో చేర్చారు. వారికి సాక్షులుగా నోటీసులు జారీ చేసి వాంగ్మూలాల నమోదు ప్రారంభించారు. మంగళవారం పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, గద్వాల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ సరిత, ఆమె భర్త తదితరులు సిట్ ఎదుట హజరై వాంగ్మూలాలు ఇచ్చారు.

**నేడు మరికొందరు**

బుధవారం ఈటల రాజేందర్, ధర్మపురి అర వింద్, రఘునందన్‌రావు సహా మరికొందరు బీజేపీ కీలక నేతలు సిట్ ముందు వాంగ్మూ లాలు ఇవ్వనున్నారు. మరోపక్క ప్రభాకర్ రావును మంగళవారం విచారించాల్సి ఉండగా.. బుధవారానికి వాయిదా వేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎస్ఐబీ, స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్ఓటీ) వేల ఫోన్లు ట్యాప్ చేసింది. రాజకీయ నాయకులు, బడా వ్యాపారులు, ప్రముఖులు, కొందరు జర్నలిస్టు లపై ఎస్ఓటీ నిఘా ఉంచిందని తేలింది. 2023 నవంబర్ 15న ఒకేరోజు ఏకంగా 600 ఫోన్లు ట్యాప్ చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ట్యాపింగ్ చేసే ఫోన్ నంబర్లు, వివరాలను రివ్యూ కమిటీని సమర్పించాల్సి ఉంటుంది. దీంతో ప్రభాకర్‌రావు అవన్నీ మావోయిస్టులు, వారికి మద్దతు ఇస్తున్నవారివి అని చెప్పి ట్యాపింగ్‌కు అనుమతి పొందారు. ఫలానా నంబర్లు ట్యాప్ చేయాలని సర్వీస్ ప్రొవైడర్లకు రాసిన లేఖల్లో కొన్నింటిని సిట్ అధికారులు సేకరించారు. నాడు అధికార పార్టీ ఎమ్మెల్యేల్లో అసంతృప్తుల ఫోన్లు సైతం ఎస్ఓటీ ట్యాప్ చేసింది. ప్రణీత్‌రావు ఆ వివరాలను ఎస్ఐబీలో అదనపు ఎస్పీగా ఉన్న భుజంగరావుకు అందించారని సిట్ గుర్తించింది. ట్యాపింగ్ ద్వారా రికార్డు చేసిన సంభాషణలను నివేదికలుగా మార్చి అవసరమైన వారికి ప్రభాకర్‌రావు పంపారు. దీనికోసం ప్రత్యేకంగా టైపింగ్ బృందా లను ఏర్పాటు చేశారు. ట్యాపింగ్‌లో వెలుగులోకి వచ్చిన కీలక వివరాలను అప్పటి అధికారపార్టీ నేతలకు భుజంగరావు, రాధాకిషన్‌రావు అందించినట్లు అధికారులు చెప్తున్నారు.

**కేసీఆర్, కేటీఆరే సూత్రధారులు**

రేవంత్‌రెడ్డి పీసీసీ చీఫ్‌గా, నేను వర్కింగ్ ప్రెసి డెంట్‌గా 2021లో బాధ్యతలు స్వీకరించాం. అప్పటి నుంచి చాలా సందర్భాల్లో మా కదలి కల్ని వాళ్లు గుర్తించారు. దీంతో మా ఫోన్లు ట్యాపింగ్‌లో ఉన్నాయని అనుమానం వచ్చింది. అప్పటి చీఫ్ సెక్రటరీని కలిసి ఫిర్యాదు చేశా ం. ఇవాళ వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. చట్ట వ్యతిరేకంగా కొన్ని వేల మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాప్ చేశారు. ఇది హేయ మైన చర్య. ఇలాంటి చర్యకు పాల్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్, కేటీఆర్‌లు సిగ్గుతో తల వంచుకోవాలి.

# ఖమేనీ ఎక్కడ నక్కాడో మాకు తెలుసు

**ప్రస్తుతానికి ఆయనను చంపాలనుకోవడం లేదు**

**ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక**

**మరింత తీవ్రమైన ఇరాన్‌ఇజ్రాయెల్ యుద్ధం**

**ఇజ్రాయెల్ దాడిలో ఖమేనీ సన్నిహితుడు అలీషన్మాదీ హతం**

**ఇజ్రాయెల్ గూఢచార విభాగం మొస్సాద్ కేంద్ర కార్యాలయంపై ఇరాన్ క్షిపణుల వర్షం**

**డ్రోన్ల తయారీ కేంద్రానికి భారీ నష్టం**

**రెండు ఇరాన్ ఎఫ్14 యుద్ధవిమానాలు భస్మీపటలం**

**పలు దేశాల గగనతలాలు మూసివేత**

**ఎయిర్‌పోర్టుల్లో వేలాదిమంది పడిగాపులు**

**యుద్ధం ముగియాలి : జి7**

**ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్**



వాషింగ్టన్: ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అల్ ఖమేనీ రహస్య ప్రదేశంలో దాక్కున్నట్లు వార్తల వచ్చిన విషయం తెలిసిందే. ఖమేనీ మట్టుబెడితే తప్ప తమ రెండు దేశాల మధ్య యుద్ధం ఆగదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సైతం తాజాగా ప్రకటించడం విదతమే. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఖమేనీ ఎక్కడ దాగి ఉన్నాడో అమెరికాకు తెలుసు. అయితే ప్రస్తుతానికయితే ఆయనను హతమార్చాలని అనుకోవడం లేదు. ఆయన ఓ ఈజీ టార్గెట్ , ప్రస్తుతానికయితే అక్కడ సురక్షితంగా ఉన్నారు' అని అన్నారు. 'అయితే క్షిపణులు సామాన్య పౌరులను బలి తీసుకోవడాన్ని సైతం మేము కోరుకోవడం లేదు. మా ఓపిక తగ్గిపోతోంది. మీరు ఈ విషయాన్ని నా దృష్టికి తీసుకువచ్చినందుకు థ్యాంక్స్' అని అన్నారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ మీడియా మంగళవారం ఓ పోస్టును ఉంచారు. అంతేకాదు ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.

## కాళేశ్వరంపై బీఆర్ఎస్ పోరుబాట



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ బరాజ్‌ను మరమ్మతు చేసి పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్న బీఆర్ఎస్.. ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న ప్రచారాన్ని ఎండగట్టాలని నిర్ణయించింది. కాళేశ్వరం ప్రాజెక్టు వాస్తవ స్థితిగతులను ప్రజలకు వివరించేందుకు ఈ నెల 21న పోరుబాట చేపట్టనుంది. మేడిగడ్డలోని రెండు పిల్లర్ల కుంగుబాటును చూపుతూ మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగమైందంటూ వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు సన్నద్ధమవుతోంది. పోరుబాట కార్యక్రమంలో భాగంగా పార్టీ నేతలు స్థానిక రైతులతో కలిసి కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉన్న బరాజ్‌లు, పంపింగ్ స్టేషన్లు, రిజర్వాయర్లను సందర్శిస్తారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లండన్ పర్యటన నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్‌రావు ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించే అవకాశాలు ఉన్నాయి. గోదావరి%-%బనకచర్ల లింక్ ప్రాజెక్టును అడ్డుకోవడంలో కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, ఆ పార్టీల వైఖరిని ఎండగట్టేందుకు మరో నిరసన కార్యక్రమాన్ని కూడా చేపట్టాలని బీఆర్ఎస్ భావిస్తోంది. వచ్చే నెలలో బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా రాష్ట్ర బంద్ లేదా సడక్ బంద్ చేపట్టాలని బీఆర్ఎస్ యోచిస్తోంది. దీనిపై ఈ నెలాఖరులోగా కార్యాచరణ ప్రకటించే అవకాశమున్నట్లు బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి.

**నేడు లండన్‌కు కేటీఆర్**

ఇంగ్లండ్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ ఆధ్వర్యంలో ఈ నెల 20, 21 తేదీల్లో జరిగే రెండు రోజుల సదస్సులో కేటీఆర్ పాల్గొంటారు. ఈ సదస్సులో 'ఫ్రాంటియర్ టెక్నాలజీస్ ఫర్ డెవలప్‌మెంట్ ఇన్ ఇండియా' అనే అంశంపై కేటీఆర్ కీలకోపన్యాసం చేస్తారు. దేశ ప్రగతి, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలు, టెక్నాలజీ తదితరాలపై చర్చిస్తారు. ఈ సదస్సులో పాల్గొనేందుకు బుధవారం రాత్రి కేటీఆర్ లండన్‌కు బయలుదేరనున్నారు. ఈ నెల 24న హైదరాబాద్‌కు తిరిగి వస్తారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. కాగా వైద్య పరీక్షల కోసం నందినగర్ నివాసానికి వచ్చిన పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ మరో రెండు రోజులపాటు ఇక్కడే బస చేయనున్నారు. ఇక్కడే పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ అయ్యి రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, రాజకీయ పరిణామాలపై చర్చిస్తున్నట్లు తెలిసింది. ఇటీవల అమెరికాలోని డాలస్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహణలో క్రియాశీలంగా పనిచేసిన బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం సమన్వయకర్త మహేశ్ బిగాలా మంగళవారం కేసీఆర్‌ను కలిశారు. డాలస్ సభను విజయవంతంగా నిర్వహించిన పార్టీ ఎన్ఆర్ఐ విభాగం నేతలను కేసీఆర్ అభినందించారు.

## బనకచర్లపై అఖిలపక్షం

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం తలపెట్టిన గోదావరి- బనకచర్ల లింక్ ప్రా జె క్టు విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక ని ర్ణ యం తీసుకుంది. బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏ ర్పాటు చేసింది. ఈ ప్రాజెక్టుపై అన్ని పార్టీల లోక్ సభ, రాజ్యసభ సభ్యులకు పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ఇవ్వాలని నిర్ణయించింది. రాష్ట్ర సచివాలయంలోని నీటిపారుదల శాఖ కార్యాలయంలో నే డు సాయంత్రం 4 గంటలకు నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజేంటేషన్ (పిపిటీ) ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డి సైతం ముఖ్య అతిథిగా పాల్గొననుండగా కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లతో పాటు బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం పార్లమెంట్ సభ్యులను కూడా రాష్ట్ర ప్ర భుత్వం ఆహ్వానించింది. ఈ మేరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వారికి ఆహ్వాన లేఖలను పంపించారు.గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేస్తుందని,అందులో భాగంగా 22 జనవరి 2025 న కేంద్ర ఆర్థిక, జల్‌శక్తి మంత్రులకు రాసిన లేఖలను సైతం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్ని పార్టీలకు ఆహ్వాన పత్రికతో పాటు ఈ లేఖలను సై తం పంపించారు. ఈ ప్రాజెక్టు విషయంలో అభ్యంతరాలను తెలుపుతూ జూన్ 3న సిఎం రేవంత్ రెడ్డి తో కలిసి కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్‌ను కలిసి వి షయాన్ని వివరించినట్టుగా ఆ లేఖలో మంత్రి ఉ త్తమ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని అంశాల ను దృష్టిలో ఉంచుకొని తదుపరి చర్యలు తీసుకునేందుకు నేడు ఈ పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ని ర్వహించబోతున్నట్లు మంత్రి ఉత్తమ్ ఆహ్వాన లేఖ లో తెలిపారు. ఎపి ప్రభుత్వం కేంద్ర జలశక్తి శాఖ వద్దకు బనకచర్ల ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపిందని, ప్రాథమిక అధ్యయనంలో, ఈ ప్రాజెక్ట్ 1980 నాటి గోదావరి జల వివాద ట్రి బ్యునల్ అవార్డు, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014ను ఉల్లంఘించినట్లు కనిపిస్తోందని మంత్రి ఉత్తమ్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఈ ఏడాది జనవరి 22వ తేదీన కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ ప్రాజెక్ట్ తెలంగాణ ప్రజల నీటి హక్కులను హరించేలా ఉందని ఆ లేఖలో మంత్రి పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కేంద్ర జల్‌శక్తి శాఖ తమకు ఎపి నుంచి ఎలాంటి డిపిఆర్ అందలేదని పేర్కొంది. ఆ తర్వాత కూడా పలుమార్లు మంత్రి ఉత్తమ్ కేంద్రానికి లేఖలు రాశారు. ఎపి జలశక్తి శాఖకు ప్రతిపాదనలు పంపినందున దీనిని అడ్డుకునేందుకు ఎలా ముందుకెళ్లాలన్న విషయం చర్చించేందుకు రావాలని అన్ని పార్టీలకు మంత్రి ఉత్తమ్ విజ్ఞప్తి చేయడంతో నేడు అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**నీటిని తరలించే హక్కు మాకూ ఉంది: ఎపి మంత్రి నిమ్మల రామానాయుడు**

తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించి అప్పుడు, ఇప్పుడు సిఎం చంద్రబాబు సానుకూలంగా ఉన్నారని ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఎపి సచివాలయంలో మంగళవారం ఆయన బనకచర్ల ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో తగిన మదింపు లేకుండా ఎగువన ప్రాజెక్టులు కడితే నష్టపోయేది ఎపి రైతులేనన్నారు. దిగువ పరీవాహక ప్రాంతాల ప్రత్యేక హక్కులు గురించి మాత్రమే చంద్రబాబు మాట్లాడారని ఆయన పేర్కొన్నారు. అంతే తప్ప తెలంగాణ ప్రాజెక్టులను ఆపాలనే ప్రయత్నం కాదన్నారు. గతంలో సీతమ్మ బ్యారేజీ, సీతారాం సాగర్ లిఫ్టను కూడా తాము వ్యతిరేకించ లేదన్నారు. గోదావరి నుంచి ఇతర రివర్ బేసిన్‌లకు నీటిని తరలించే హక్కు చట్టం ప్రకారం తమకు ఉందని ఆయన స్పష్టం చేశారు. ఆ చట్టం ప్రకారమే తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారని, ఎపిలోనూ తాము బనకచర్ల ప్రాజెక్టును చేపడుతున్నట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

## నాలుగుచోట్ల ఆధునిక గోశాలలు

స్థ లాభావం, ఇతర సమస్యలతో అవి తరచూ మృ త్యువాత పడుతున్నాయని సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పరిస్థితులను అధిగమించి గోవుల సంరక్షణే ధ్యేయంగా తొలుత రాష్ట్రంలోని నా లుగు ప్రదేశాల్లో ఆధునిక వసతులతో గోశాలలు నిర్మించాలని సిఎం సూచించారు. ప్రముఖ దేవస్థానాల ఆధ్వర్యంలో కోడె మొక్కులు చెల్లించే వే ములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశు సంవర్ధక శాఖ వి శ్వ విద్యాలయం సమీపంలో విశాల ప్రదేశాల్లో తొలుత గోశాలలు నిర్మించాలని సిఎం సూచించారు. భక్తులు అత్యధిక భక్తిశ్రద్ధలతో సమర్పిం చే కోడెల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనపర్చాలని సిఎం సూచించారు. వేములవాడ సమీపంలో వంద ఎకరాలకు తక్కువ కాకుండా గోశాల ఉండాలని సిఎం తెలిపారు. గో సంరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతటి వ్యయానికైనా వెనుకాడదని సిఎం స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్రంలో గోశాలల నిర్వహణకు సంబంధించిన అప్రోచ్ పేపర్‌ను అధికారులు సిఎంకు అందజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, శ్రీనివాసరాజు, పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్, ల్యాప్‌టాప్ ఇవ్వాల్సిన అవసరం లేదు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భావిస్తున్నారు. మంగళవారం తన న్యాయవాదులతో విచారణ తీరు తెన్నులపై చర్చించారు. 'ఏసీబీ విచారణ ప్రభుత్వ నిర్ణయంతో నిర్వహించిన క్రీడా కార్యక్రమానికి సంబంధించినది. ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తర్వాత రేసు నిర్వహణ పూర్తిగా అధికార యంత్రాంగం ద్వారా సాగింది. ఇందులో కేటీఆర్ వ్యక్తి గతంగా పరిమిత పాత్ర మాత్రమే వహించారు. ఫార్ములా-ఈ కేసు ప్రభుత్వ లావాదేవీకి సంబంధించినదే తప్ప, వ్యక్తిగత సంభాషణకు సంబంధించి కాదు' అని కేటీఆర్ న్యాయవాదులు స్పష్టం చేశారు. 'ఈ అంశానికి సంబంధించి ఆయా సంస్థలతో జరిగిన ఒప్పందాలన్నీ ప్రభుత్వానికి అందుబాటు లో ఉన్నాయి. అప్పట్లో మంత్రిగా ఉన్న కేటీఆర్‌ను వ్యక్తిగత సమాచారం అడిగే హక్కు ఏసీబీకి లేదు. సమాచారం అంతా ప్రభుత్వానికి అందు బాటులో ఉన్నా కేవలం రాజకీయ వేధింపుల కోణంలో కేటీఆర్ మొబైల్ ఫోన్‌ను అడగడం వెనుక న్యాయ సమ్మతమైన కారణాలు లేవు' అని న్యాయ వాదులు కేటీఆర్‌కు చెప్పినట్లు సమాచారం. 'విచారణ సంస్థలు ఒక పౌరుడి నుంచి సేకరించిన సమాచారాన్ని తిరిగి అదే పౌరునిపై వాడే కుట్ర చేయడం అన్యాయమని గతంలో కోర్టులు పలు తీర్పులు ఇచ్చాయి. వ్యక్తిగతంగా వాడే ఫోన్లను కోర్టు తీర్పు లేకుండా ఇవ్వాల్సిన అవసరం లేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, ఐటీ చట్టం ప్రకారం ఏసీబీ తీరు వ్యక్తిగత హక్కులకు విఘాతం కలిగిస్తుంది. ఈ చట్ట ప్రకారం కేవలం కోర్టు తీర్పుతోనే విచారణ సంస్థలు మొబైల్, ల్యాప్‌టాప్ లాంటి వ్యక్తిగత ఉపకరణాలు అడగవచ్చు. ఎలాంటి ప్రజాప్రయోజనం లేని సందర్భంలో విచారణ సంస్థలు ఇలాంటి ఆదేశాలు ఇవ్వలేవన్నారు. ఈ కేసు పూర్తిగా రాజకీయ వేధింపుల కోణంలో జరుగుతోంది' అని కేటీఆర్‌కు న్యాయవాదులు వివరించారు.


## కిషన్‌రెడ్డీ జీ..నాకు అప్పాయింట్‌మెంట్ ఇవ్వండి: రాజాసింగ్

కలిసేందుకు సమయం ఇవ్వాలని రాజాసింగ్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఎక్కడ, ఎప్పుడు అందుబాటులో ఉంటారో తెలియజేస్తే, తానే అక్కడికే వచ్చి కలుస్తానని, అందుకు తనకు సమయం కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా రాజాసింగ్ సానుకూల ధృక్పథంతో మాట్లాడుతూ రాష్ట్రానికి, దేశానికి బీజేపీ అవసరమని అన్నారు. ఈ సమయంలో వ్యక్తిగత విషయాలు పక్కన బెట్టి పార్టీలో అంతా ఐక్యంగా కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. అందరూ సమష్టిగా పనిచేస్తేనే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో గత కొన్ని నెలలుగా కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తదితరులపై పరోక్షంగా విమర్శలు గుప్పించి ఒక్కసారిగా కిషన్‌రెడ్డి అపాయింట్‌మెంట్ ఇవ్వాలని ఎవరూ ఊహించని రీతిలో కోరడం ప్రస్తుతం ఆ పార్టీ నాయకుల్లో చర్చ సాగుతోంది. అయితే ఇలా మీడియా ద్వారా కిషన్‌రెడ్డికి విజ్ఞప్తి చేయడంపై ఆయన ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

## మూడెకరాల రైతులకు భరోసా

హైదరాబాద్: రైతు భరోసా ఇచ్చి రైతులకు అండగా నిలబడతామన్న సిఎం రేవంత్‌రెడ్డి ఆ మా ట ప్రకారం రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నారు. వానాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభం అయ్యే నా టికి ఈ పథకాన్ని అమలు చేయడం ప్రారంభించారు. దీనిలో భాగంగా ఈ నెల 16 సోమవారం రెండు ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఉన్న రైతులందరి ఖాతాల్లోకి ఎకరానికి రూ.6 వే ల చొప్పున నిధులను ప్రభుత్వం జమ చేసింది. కాగా మంగళవారం మూడు ఎకరాల వరకు ఉన్న రైతులందరి ఖా తాల్లో ఎకరానికి రూ.6 వేల చొప్పున రూ.1,551.89 కోట్లను జమ చేసే వి ధంగా నిధులను విడుదల చేశామని మంత్రి తుమ్మల తెలిపారు. మూడు ఎకరాలు ఉన్న 10.45 లక్షల మంది రైతులకు సంబంధించిన 25.86 లక్ష ల ఎకరాలకు గాను రైతు భరోసా కిం ద ఈ నిధులను విడుదల చేసినట్లు మంత్రి స్పష్టం చేశారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన అర్హులైన రైతులందరికి రైతు భరోసా అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

## తల్లిదండ్రులు ఉన్నంత వరకు వాటాలు కోరకుండా చేయాలి



హైదరాబాద్: నిత్యం పెరిగిపోతున్న తోబుట్టువుల ఆస్తి తగాదాలు, వివాహ వివాదాలపై ఓ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉన్నత చదువులు చదువుకుని.. మంచి ఉద్యోగం చేస్తూ.. ఆర్థికంగా బాగానే ఉన్నా.. స్వల్ప ఆస్తి కోసం కొందరు సోదరులు, సోదరీమణులతో కొట్లాడుతుంటారన్నారు. ఒకరిపై ఒకరు కేసులు, పిటిషన్లు వేసుకుంటూ న్యాయస్థానాలను పెద్ద ఎత్తున ఆశ్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేటలోని అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని గతంలో ఈ కోర్టు ఇచ్చిన ఆదేశాలను మునిసిపల్ అధికారులు అమలు చేయడం లేదంటూ హైదరాబాద్ నివాసి చార్టర్డ్ అకౌంటెంట్ రాహుల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కూల్చిన తర్వాత స్థలాన్ని సమానంగా పంచేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి విచారణ చేపట్టారు. 2024, ఫిబ్రవరిలో జారీ చేసిన స్పీకింగ్ ఆర్డర్ ప్రకారం చర్యలు చేపట్టి.. స్టేటస్ రిపోర్టును తమకు తెలియజేయాలని సూర్యాపేట మునిసిపాలిటీని ఆదేశించారు. తదుపరి విచారణ జూలై 28కి వాయిదా వేశారు. కేసు విచారణ సందర్భంగా పిటిషన్ వేసిన వ్యక్తి ఆ భవనంలో ఉంటున్న వారికి సోదరుడు అని.. నలుగురి మధ్య ఆస్తి వివాదం ఉందని తెలుసుకుని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మధ్య ఇలాంటి పిటిషన్లు న్యాయస్థానాల్లో పెరిగిపోతున్నాయని, కుటుంబ సంబంధాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# అనారోగ్యంతో మరణించిన జర్నలిస్టు కుటుంబానికి టీడబ్ల్యూజేఎఫ్ నేతల పరామర్శ

## రూ.35 వేల ఆర్థిక సహాయం అందజేత



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- అనారోగ్యంతో ఇటీవల మరణించిన సీనియర్ జర్నలిస్టు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యుడు పెంటూకర్ శ్రీనివాస్ కుటుంబాన్ని సొసైటీ అధ్యక్షుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ లు మంగళవారం పరామర్శించారు. మల్కాజ్ గిరి లోని వారి ఇంటికి వెళ్లి శ్రీనివాస్ భార్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కుటుంబాకి ఆర్థిక సహాయం కింద మామిడి సోమయ్యతో పాటు సొసైటీ ఉపాధ్యక్షుడు పిల్లి రాంచందర్, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, పలువురు సొసైటీ సభ్యులు చేసిన 35 వేల రూపాయలను మామిడి సోమయ్య.. దివంగత శ్రీనివాస్ భార్య అర్పన కు అందజేశారు. దాదాపు పాతికేళ్ళుగా వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా పని చేసిన శ్రీనివాస్ ఆర్థికంగా ఏ మాత్రం ఎదగక పోగా..పైగా ఒక పత్రిక నడిపేందుకు పెట్టుబడి కోసం, కుటుంబ పోషణ, పిల్లల చదువుల కోసం సొంతింటిని అమ్ముకోవడం బాధాకరమని మామిడి సోమయ్య అన్నారు. భార్య, ఉన్నత చదువులు చదువుకుంటున్న ఇద్దరు కూతుళ్ళతో కలిసి పదహారేండ్లుగా కిరాయి ఇంట్లో ఉంటున్నారని తెలిపారు. జర్నలిజం వృత్తిని నమ్ముకుని ఏళ్ళతరబడి జర్నలిస్టుగా పనిచేస్తున్న శ్రీనివాస్ లాంటి అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేక ఆర్థికంగా అత్యంత ధీనస్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటు ప్రభుత్వం గానీ, అటు యాజమాన్యాలు గానీ జర్నలిస్టుల సంక్షేమ పట్ల ఎంత మాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదని అన్నారు. చనిపోయిన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం కొన్నేళ్ల నుంచి ఇస్తున్న లక్ష రూపాయల సహాయమే నేటికీ ఇస్తున్నారని, ఈ సహాయాన్ని కనీసం 10 లక్షలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేసి ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.



## డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేస్తా..

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..

శేరిలింగంపల్లి,జూన్ 17 (వాయిస్ టుడే): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ, బీ - బ్లాక్ లో నెలకొన్న డ్రైనేజీ మరియు పలు సమస్యలను అసోసియేషన్ సభ్యులు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన స్థానిక నాయకులు, వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్ రెడ్డితో కలిసి శ్రీరామ్ నగర్ కాలనీ, బి - బ్లాకు లో పర్యటించారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు తనవంతు కృషి చేస్తానని, అధికారులతో సమీక్ష చేసి శాశ్వతంగా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా ప్రణాళికలు రచించి స్థానికులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రెసిడెంట్ జగన్ మోహన్ రెడ్డి, రవి కిరణ్, రంజిత్, వెంకటేశ్వర్ రావు, పురం విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్ యాదవ్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బస్తి బాట కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్ 17జూన్( వాయిస్ టుడే ): రహేమత్ నగర్ డివిజన్ హెచ్ ఎఫ్ నగర్ ఫేస్-1 లో అధికారులతో కలిసి పర్యటించి బస్తి వాసుల ను కలిసి సమస్య లను అడిగి తెలుసుకున్నా రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి . ముఖ్యంగా మురుగనీరు సమస్య, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల పైన స్థానిక ప్రజలతో వారు మాట్లాడారు. అక్కడక్కడ కొన్ని సమస్యలు ఆయన దృష్టికి రాగ అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో కలిసి త్వరలో పరిష్కరించాలని వారిని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమం లో ఏ ఈ భరత్ వాటర్ వర్క్స్ మేనేజర్ జై ప్రకాష్, రాజేందర్ స్ట్రీట్ లైట్ సూపర్ వైజర్ రాజు మరియు ఇతర అధికారులు డివిజన్ నాయకులు పాల్గొన్నారు..

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టుకు ఎమ్మెల్యే రాజాసింగ్, టీడబ్ల్యూజేఎఫ్ నేతల పరామర్శ



ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి):- మహబూబ్ నగర్ జిల్లాలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్టు దాసరి నర్సింహ ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు పద్మనాభరావులు మంగళవారం గోషామహల్ శాసన సభ్యులు రాజసింగ్ తో కలిసి పరామర్శించారు. అపస్మారక స్థితిలో ఉన్న నర్సింహ ఆరోగ్య పరిస్థితిని వారు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మహబూబ్ నగర్ లో చాలా కాలం ప్రజాశక్తి, మన తెలంగాణ తదితర పత్రికల్లో రిపోర్టర్ గా పని చేసిన నర్సింహ ఇటీవల బైక్ పై వెళుతుండగా కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అతని తలకు బలమైన గాయమై రక్తం గడ్డకట్టడంతో కోమాలోకి వెళ్లాడు. నర్సింహ ను పరామర్శించిన జర్నలిస్టు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అతని కుటుంబానికి ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం చేశారు.

## కేసీఆర్ ఫోన్ ట్యాపింగ్‌తో వ్యక్తి గత స్వేచ్ఛను భంగం కలిగించడం దుర్మార్గమైన చర్య

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.




కూకట్ పల్లి: జూన్ 17(వాయిస్ టుడే) సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఫోన్ ట్యాపింగ్ లో భాగంగా నా వ్యక్తిగత మరియు పొలిటికల్ నెంబర్ రెండు ఫోన్ నెంబర్లు ఫోన్ ట్యాపింగ్ అయ్యాయని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో 2023 ఎన్నికల సమయంలో నవంబర్ 14 నుండి 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా 600 ఫోన్లు ట్యాపింగ్ చేశారని కాంగ్రెస్ పార్టీ నాయకులవి 450 పైన మిగితావి వివిధ రంగాల వారివి ట్యాపింగ్ చేశారని సిఐ చెప్పారన్నారు. అందులో నా నెంబర్లు ఉన్నాయని తెలిపారు. ఇందులో కేసీఆర్, ఆనాటి పాలకుల ఆలోచన ప్రతి పక్ష పార్టీలు బ్రతకొద్దని, ట్యాపింగ్ ఆయుధంతో రాజకీయ నేతలను, సినీ ప్రముఖులను, వ్యాపారవేత్తలను, న్యాయ మూర్తులను అందరిని బ్లాక్ మెయిల్ చేసి అందరి జీవితాలతో ఆడుకున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసి అనేక కుటుంబాలలో చిచ్చు పెట్టి, ప్రతిపక్ష నాయకులకు నిద్రలేకుండా చేసి, వారు చేసే పనులను తెలుసుకుని బ్లాక్ మెయిల్ చేసి రాజకీయంగా వాడుకున్న దుర్మార్గమైన చర్య తెలంగాణ రాష్టంలో జరిగితే దేశం మొత్తం ఉలిక్కిపడిందన్నారు. రాష్టంలో బీఆర్ఎస్ గత 8 ఏళ్లపాటు ఫోన్ ట్యాపింగ్ లు చేశారని, ఆనాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్టుగానే అవినీతి చేసిన వాళ్ళని చట్టం ముందు నిలబెడుతా ప్రభాకర్ రావు మీరు ఏ దేశంలో దాక్కున్నా తెలంగాణకు రప్పించి చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాదని, ఈ రోజు అదే జరుగుతుందన్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ లో ఎస్ ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావును మిగితా నిందితులందరిని వెంటనే శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

## ప్రొగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్



సికింద్రాబాద్, జూన్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రం లో ప్రభుత్వ విద్యా సంస్థలు సమస్యలకు నిలయాలుగా మారాయనీ, ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలనీ ప్రొగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ డిమాండ్ చేసింది. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రొగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశం లో పి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోట ఆనందరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు యన్.రాజశేఖర్, రాష్ట్ర నాయకులు పి.ప్రశాంత్, శ్రీధర్ యాదవ్ లు మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా బ్రాండ్ పేరుతో ఆర్భాటం చేస్తూ మరొకవైపు ప్రభుత్వ పాఠశాలలను, యూనివర్సిటీలను, కాలేజిలను, రెసిడెన్షియల్ పాఠశాలను నిర్లక్ష్యం చేస్తున్నారనీ విమర్శించారు.

ప్రభుత్వ విద్యా సంస్థలు, హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కల్పన, మరమ్మత్తులు చేయలేదనీ, యూనివర్శిటీలలో ప్రొఫెసర్ల ను భర్తీ చేయలేదనీ, పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల భర్తీ చేయలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలను గురుకులాను, సంక్షేమ హాస్టళ్లను మూసివేస్తున్నారనీ దుయ్యబట్టారు. శిథిలావస్థలో వున్న సంక్షేమ హాస్టళ్లకు, గురుకులాలకు పక్కా బిల్డింగులు నిర్మించడం లేదనీ, మెజారిటీ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు ప్రైవేటు అద్దె బిల్డింగులలో కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వం గత ఏడాదిగా కనీసం వాటి అద్దె కూడా చెల్లించలేదన్నారు. దీంతో బిల్డింగుల యాజమానులు హాస్టళ్లకు తాలాలు వేశారని, పెండింగ్ ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లు విడుదల చేయలేదాని, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా సంస్థలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలిని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం రూపొందించకుండా ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజు దోపడీని ప్రోత్సాహించడం సరికాదన్నారు. ప్రభుత్వం ప్రైవేటు,కార్పొరేట్ అనుకూల విధానాలు మానుకొని రానున్న అసెంబ్లీ సమావేశాలలో ఫీజు నియంత్రణ చట్టం రూపొందించాలన్నారు. శ్రీచైతన్య, నారాయణ, ఆల్ఫోర్స్, భాష్యం, ఆకాశ్, అనురాగ్, ఎస్ఆర్,అరోరా, మల్లారెడ్డి వంటి ప్రైవేటు,కార్పొరేట్ సంస్థలు చేస్తున్న విద్యా వ్యాపారాన్ని, ఫీజు దోపిడీని అరికట్టాలన్నారు. లేని యెడల విద్యార్థులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సినియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్ జూన్ 17(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా గాజులరామారం మహాదేవపురం బాలయ్య నగర్ కమాన్ వద్ద యువనాయకులు ఇ.గంగారం ఆధ్వర్యంలో రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వేడుకల్లో హాజరయ్యారు. శ్రీశైలం గౌడ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా పలువురు తీసుకొొచ్చిన కేక్‌లను కట్ చేయించి ఆయనకు తినిపించారు. శాలువాలు కప్పి, బొకేలు, జ్ఞాపికలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు శ్రీశైలం గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు.



## కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

కుత్బుల్లాపూర్ జూన్ 17(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ బాచుపల్లి పరిధిలోని 18 వ డివిజన్ సాయి అనురాగ్ కాలనీ రోడ్ నెం .7A, రోడ్ నెం .7B% సీసీ రోడ్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. మున్సిపల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి 35,00,000 రూ మంజూరు చేయించి ఈరోజు సీసీ రోడ్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ను ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం కాలనీ వాసులు శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు కాలనీ కొరకు మరి కొన్ని మౌలిక సదుపాలయ కొరకు హన్మంతన్నకు వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, న్ ఎం సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి సెక్రటరీ కోలన్ బాల్ రెడ్డి, డివిజన్ రాజేందర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు షబీర్, శ్రీనివాస్, కావ్య, శ్రీకాంత్, శ్రీధర్ గౌడ్, జితేందర్ రెడ్డి, రాజ్ కుమార్, హనుమంత్, నవీన్ కుమార్, జిత్తు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



## "మావురాల ఎల్లమ్మ" దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ జూన్ 17(వాయిస్ టుడే) 130 - సుభాష్ నగర్ జీడిమెట్ల డిపో వద్ద గల శ్రీశ్రీశ్రీ మావురాల ఎల్లమ్మ దేవాలయంలో శివ హనుమాన్ స్యాండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి కళ్యాణ మహెూత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, మావురాల ఎల్లమ్మ అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, అసోసియేషన్ నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## అధికారుల నిర్లక్ష్యం.. దుర్వాసనతో లక్ష్మీ నగర్ వాసులు సతమతం..

### పలుమార్లు ఫిర్యాదు చేసిన స్పందించని అధికారులు, ప్రజా ప్రతినిధులు: బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి,జూన్ 17(వాయిస్ టుడే): మియాపూర్ డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీలో డ్రైనేజీ లైన్ మళ్లించకుండా చెరువు సుందరీకరణ పేరుతో కనీస ప్రత్యామ్నాయం లేకుండా డ్రైనేజీ నీళ్లను కాలనీలోకి వదిలేయడం వలన కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీ వాసులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయన బీజేపీ నాయకులు,కాలనీ వాసులతో కలిసి లక్ష్మీ నగర్ కాలనీలో పర్యటించారు. అనంతరం ఆయన సంబంధిత జిహెచ్ఎంసి ఉప కమిషనర్, ఇరిగేషన్, వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి ఇట్టి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్థానికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని త్వరితగతిన శాశ్వతంగా సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అయన అధికారులను కోరారు. చర్యలు చేపట్టడంలో జాప్యం చేస్తే జనతా పార్టీ ఆధ్వర్యంలో జోనల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అధికారులకు రవికుమార్ యాదవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరసింహ రాజు నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, సీనియర్ నాయకులు నాగుల గౌడ్, మాణిక్ రావు, గణేష్, జితేందర్, శ్రీనివాస్, శివరాజ్ ,శివ రెడ్డి,రాము,పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం, 18 జూన్ 2025

## మైనారిటీలకు బడ్జెట్ కేటాయింపులో సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### టీజీ ఐయుఎంఎల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మీర్ హమీద్ అలీ



సికింద్రాబాద్, జూన్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): మైనారిటీలకు బడ్జెట్ కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందనీ తెలంగాణ రాష్ట్ర ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మీర్ హమీద్ అలీ విమర్శించారు. మైనారిటీలకు తగినంత బడ్జెట్ కేటాయించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మంగళవారం తన కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేశారు. ముస్లిం సోదరులకు జూన్ 27 నుండి మోహర్రం మాసం ప్రారంభమవుతుందన ఇస్లామిక్ నూతన సంవత్సరం కావడంతో, ముస్లిం సమాజంలోని ప్రతి వర్గం ఈ పవిత్రమైన రోజు కోసం ఎదురుచూస్తుందని తెలిపారు. తామే అషురా ఖానఖాన్‌లకు ఏర్పాట్లు చేసుకుంటున్నామని ప్రభుత్వం వెంటనే బడ్జెట్ విడుదల చేయాలని కోరారు. నూతన సంవత్సరం కోసం చారిత్రక ప్రదేశాలు, భవనాలను పునరుద్ధరించి పెయింటింగ్ చేస్తూ ముస్తాబు చేస్తున్నామని అయినా రాష్ట్ర ప్రభుత్వం నిర్వాణ కమిటీలకు నిధులు ఎప్పుడు విడుదల చేస్తారని ప్రశ్నించారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని బడ్జెట్ విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఓయూను సందర్శించిన బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్



సికింద్రాబాద్, జూన్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీని హైదరాబాదులోని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ విన్ ఓవెన్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అకడమిక్ భాగస్వామ్యం, ఉన్నత విద్యలో పరస్పర సహకారం కోసం వర్సిటీ అధికారులతో సంప్రదింపులు జరిపారు. యూకే లోని ప్రఖ్యాత విద్యాసంస్థలతో అకడమిక్, పరిశోధనా సహకారాలను అన్వేషించి ఓయూతో కలిసి పనిచేసే విషయమై వారు చర్చించారు. ఓయూ పరిపాలనా భవనంలో జరిగిన సమావేశంలో గ్లోబల్ అకడమిక్ వాతావరణాన్ని ఏర్పరచేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఓయూ అధికారులు స్పష్టం చేశారు. యూకే వర్సిటీలతో భాగస్వామ్యం ద్వారా ఉత్తమ విధానాలు, సంయుక్త పరిశోధనలను ప్రోత్సహించటం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులకు అంతర్జాతీయ అవగాహన కల్పించేందుకు వీలవుతుందని అభిప్రాయపడ్డారు. గెరెత్ ఓవెన్ మాట్లాడుతూ చారిత్రక ఉస్మానియా విశ్వవిద్యాలయం సాధిస్తున్న ప్రగతి, అభివృద్ధి లక్ష్యాలను అభినందించారు. ఉస్మానియా లాంటి ప్రఖ్యాత విద్యాసంస్థతో కలిసి పనిచేసేందుకు యూకే లోని ప్రైవేటు, ప్రభుత్వ విద్యా రంగం ఆసక్తిగా ఉందని చెప్పారు. ముఖ్యంగా కృత్రిమ మేధ, జీవశాస్త్రం, సస్టైనబిలిటీ, విద్యార్థుల మార్పిడి వంటి రంగాల్లో మున్ముందు ఓయూతో భాగస్వామ్యం అయ్యే అవకాశాలున్నాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఫ్యాకల్టీ ఎక్ఛేంజ్, ద్యుయల్ డిగ్రీ ప్రోగ్రాములు, ఇన్నొవేషన్ హబ్‌లు, సంయుక్త పరిశోధన నెట్‌వర్క్ వంటి ప్రాథమిక అవకాశాలు చర్చకు వచ్చాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ ట్రేడ్ అడ్వైజర్ (టెక్నాలజీ, ఎడ్యుకేషన్) టు బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ పీయూష్ అవస్తీ, ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేశ్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ ఎస్. జితేంద్ర కుమార్ నాయక్, సైన్స్ డీన్ ప్రొఫెసర్ కరుణసాగర్, ప్రొఫెసర్ కె. శ్యామల, ప్రొఫెసర్ సి. శ్రీనివాసులు, ప్రొఫెసర్ ఎల్. శివరామకృష్ణ, ప్రొఫెసర్ బి. భీమ, ఆఫీస్ ఆఫ్ ది ఇంటర్నేషనల్ అఫైర్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. విజయ, సంయుక్త డైరెక్టర్లు ప్రొఫెసర్ నాగేశ్వర్, ప్రొఫెసర్ ఎంఏ హమీద్, ఇంటర్నేషనల్ అఫైర్స్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.ద



## జర్నలిస్టుల పిల్లల చదువుకు 50% రాయితీ కల్పించాలి: ఎర్ర యాకన్న

కూకట్పల్లి, జూన్ 17(వాయిస్ టుడే): మేడ్చల్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ పిల్లలకు చదువులో 50% రాయితీ కల్పించాలని కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న అన్నారు. మంగళవారం రోజు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని విద్య శాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎర్ర యాకన్న మాట్లాడుతూ జిల్లాలో పనిచేసే జర్నలిస్టులందరికి ఎలాంటి వేతనాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తున్నామని, కావున జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో చదువు కొరకు 50% రాయితీ కల్పించాలని ఆమెను కోరారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ సెక్రెటరీలు నాగుల అంజిబాబు, సుజాత, సభ్యులు శైలజ తదితరులు పాల్గొన్నారు.

## బోనాలు నిధులకు ఆలయాల నిర్వాహకులు దరఖాస్తు చేసుకోండి...

### ఎం.ఎల్.ఏ. పద్మారావు గౌడ్...

సికింద్రాబాద్, జూన్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో వివిధ అమ్మవారి దేవాలయాల నిర్వాహకులు బోనాలు నిధుల మంజురుకు వెంటనే దరఖాస్తులు అందించాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుల్ల పద్మారావు గౌడ్ సూచించారు. ప్రతీ ఏటా బోనాలు సందర్భంగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అమ్మవారి దేవాలయాలకు అలంకరణ, ఇతరత్రా అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేసే సంప్రదాయాన్ని పాటిస్తోంది. గత సంవత్సరం నిధులు పొందిన ఆలయాల నిర్వాహకుల దరఖాస్తులను మాత్రమే స్వీకరిస్తారు. తమ ఆలయం లెటర్ హెడ్ తో పాటు ఆలయం ఫోటో, ప్రెసిడెంట్/సెక్రటరీ ఆధార్ కార్డు జెరాక్స్, ఆలయం బ్యాంక్ అక్కౌంట్ వివరాలు, నిధుల వినియోగం వివరాలతో యుటిలైజేషన్ సర్టిఫికేట్, రెండు రెవిన్యూ స్టాంప్స్ అందచేయగలరు. గత సంవత్సరం పొందిన చెక్కు జెరాక్స్ కాపీని కూడా అందించాల్సి ఉందని సూచించారు.

# సంక్షేమ బోర్డును ఇన్సూరెన్స్ రంగాలకు ఇవ్వాలన్న ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలి

### భీమా కంపెనీలకు అప్పజెప్పడంలో మతలబు ఏంటో చెప్పాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు

### లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ భారీ ధర్నా



సికింద్రాబాద్, జూన్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): భవన నిర్మాణ సంక్షేమ బోర్డు లో ప్రమాదవశాత్తు, సహజ మరణాలకు చెందిన క్లెయిమ్ లను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పాలనుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఏఐటీయూసీ తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగిన భారీ ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డును ఇన్సూరెన్స్ రంగాలకు ఇవ్వాలని ప్రభుత్వము ఆలోచన చేయడం బాధాకరమని అన్నారు. 2009 నుంచి మన రాష్ట్రంలో లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా కార్మికులకు పథకాలు అందుతున్నాయనీ, ప్రస్తుతం ఎలాంటి కారణాలు లేకుండా భీమా రంగానికి అప్పజెప్పడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో 15 లక్షాకుపైగా మంది భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డులో నమోదయరన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా చెల్లిస్తున్నటువంటి డబ్బులు లేబర్ డిపార్ట్మెంట్ చేతులు దులుపుకొని భీమా కంపెనీకి అప్పజెప్పడం లో మతలబు ఏంటో చెప్పాలన్నారు. అధికారులు ఎలాంటి కారణాలు చెప్పకుండా గోప్యంగా ఉంచడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. భీమా కంపెనీలకు అప్పజెప్పడం అంటే సంక్షేమ బోర్డు ఎత్తి వేసే కుట్రలో భాగమేనని ఆరోపించారు. అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులకు పెన్షన్ అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇన్సూరెన్స్ రంగానికి ఇచ్చే టెండర్లు వెంటనే రద్దు చేయాలని కోరారు.

ఏఐటియూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్ ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజ్ లు మాట్లాడుతూ ఈ నెల నాలుగో తేదీన గుట్టు చప్పుడు కాకుండా సంక్షేమ బోర్డు వారు ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి టెండర్ కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేశారనీ, సంక్షేమ బోర్డులో కోట్ల రూపాయలు ఉన్నప్పటికీ లేబర్ అధికారులు కార్మికులకు నిధులు మంజూరు చేయకుండా జాప్యం చేస్తూ, ఈరోజు అప్పనంగా బీమా కంపెనీ లకు అప్పచెప్పటం విచారకరమనీ అన్నారు. ఇన్సురేన్స్ కంపెనీకి అప్పజెప్పడం వల్ల కార్మికులకు వచ్చే అదనపు ప్రయోజనాలు ఏంటో చెప్పట్లేదన్నారు. కార్మికులను కార్మిక శాఖకు దూరం చేసే కుట్రలో భాగంగా ఇలాంటి ప్రయత్నం లేబర్ అధికారులు ప్రభుత్వం కూడబల్కొని చేస్తున్నారని అన్నారు. లేబర్ అధికారులు తమ పని భారం తగ్గించుకోవడం కోసం భీమా కంపెనీలకు సంక్షేమ బోర్డు నిధులు మళ్ళిస్తున్నారని అన్నారు. ఒక్కొక్క కార్మికుని కి ఎంత డబ్బు ఇన్సూరెన్స్ కంపెనీ చెల్లిస్తున్నారో అధికారులు సమాధానం చెప్పడం లేదని, ఈ పథకాన్ని ఏ విధంగా అమలు చేస్తారు దానిపై ఎవరి అజమాయిషీ ఉంటుందనే విషయాలపై అధికారుల సమాధానం దాటవేస్తున్నారని అన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును కార్మిక సంఘాల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. రెన్యువల్ గ్యాప్ పేరుతో క్లెయిమ్ నిలిపివేయడం విచారకరమని అన్నారు. కార్మికుల స్థితిగతుల గురించి కార్మిక శాఖ అధికారులకు సరైన అవగాహన ఉంటుందని నిజమైన కార్మికులను గుర్తించడంలో లేబర్ శాఖ మరింత లోతుగా పనిచేయాలని తద్వారా కార్మికులకు న్యాయం జరుగుతుందని అన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు క్లైములు భీమా కంపెనీలకు అప్పజెప్పే టెండర్లు వెంటనే రద్దు చేయక పోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మోతె నరసింహ, వర్కింగ్ ప్రెసిడెంట్ గన్నారపు రమేష్ , అధ్యక్షులు ఏం ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమ్రాన్, మేకల శ్రీనివాస్, పానుగంటి పర్వతాలు, బి ఓ సి రాష్ట్ర ఉపాధ్యక్షులు జి రాజు నూనె వెంకటేశ్వర్లు ,గాదె లక్ష్మీనారాయణ , జీ పరమేష్,సహాయ కార్యదర్శిలు కమతం యాదగిరి, ఎస్ మల్లేష్, , కే వెంకటేష్ , మల్లికార్జున్, శివశంకర్ కోశాధికారి నర్సింహారెడ్డి, శ్రీనివాస్, గణేష్, లావణ్య,రాజమ్మ,రజిత, తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

సికింద్రాబాద్, జూన్ 17(వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్తులను తీసుకువచ్చే ప్రైవేటు వాహనాలను స్కూల్ క్యాంపస్లోనికి అనుమతించబోమని బస్సులను బయటే నిలిపివేస్తున్న నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్య తీరుకు నిరసనగా విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం పాఠశాల ఎదుట ఆందోళన చేపట్టారు. పాఠశాలకు చెందిన బస్సులను మాత్రమే లోనికి అనుమతిస్తూ, ఇతర వాహనాల్లో వచ్చే విద్యార్థుల ను వాహనంతో పాటు అనుమతి ఇవ్వకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల బస్సులను మాత్రమే రావాలనే విధంగా ప్రైవేటు వాహనాలను లోని కి అనుమతించకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో చదివే విద్యార్థులను రెండు రకాలుగా విభజించే విధంగా ప్రవర్తించడం సరికాదని తెలిపారు. పాఠశాల గేటు బయటే వాహనం నిలిపివేయడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. యాజమాన్యం తీరును చూస్తే విద్యార్థులంతా కేవలం ఆ పాఠశాలకు చెందిన బస్సుల్లోనే రావాలన్న నిబంధనలు విధిస్తున్నట్లు కనిపిస్తుందన్నారు. స్కూల్ యాజమాన్యం నడిపే బస్సుల ఫీజులు ప్రైవేటు వాహనాల కంటే రెట్టింపుగా ఉన్నాయని,దీంతో తమపై ఆర్థిక భారం పడుతుందన్నారు. ఇక చాలా బస్సులు పిల్లలను తీసుకువెళ్లే సమయంలో అరనిముషం ఆలస్యమైనా బస్సును ఆపకుండా వెళుతున్నారని, దీంతో తమ పిల్లలను తిరిగి ఆటోలు, బైక్లపై స్కూళ్లో దింపాల్సి వస్తుందన్నారు. ప్రైవేటు వాహనాలవల్ల తమకు డబ్బు ఆదా అవుతుందని, అలాగే ఐదు,పది నిముషాలు ఆలస్యమైనా పిల్లలను తీసుకువెళు తుంటారని అన్నారు. స్కూల్ యాజమాన్యం నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని , లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఆందోళన విరమించే విధంగా పోలీసులు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ఆందోళన నేపథ్యంలో సమస్య పరిష్కరించేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఓ వ్యాపారి ఇంట్లో భారీ చోరీ..

సికింద్రాబాద్, జూన్ 17 (వాయిస్ టుడే): ఓ వ్యాపారి ఇంట్లో చోరీకి పాల్పడ్డ నలుగురు దొంగలను నారాయణగూడ పోలీసులు అరెస్టు చేశారు. అంబర్పేట ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి తెలిపిన వివరాల ప్రకారం హైదర్ గూడలోని అవంతి నగర్ లో నివాసం ఉండే రామకృష్ణ అనే వ్యాపారి గత నెల 25న యాత్రకు వెళ్ళారు. అతని తండ్రి వృద్ధుడు కావడంతో ఇంట్లోనే ఉంచి వెళ్ళారు. నాల్గవ అంతస్తులో ఉన్న ఇంట్లో బీరువాలో దాచిన రూ.17 లక్షల 50 వేల నగదు,173 తులాల బంగారు ఆభరణాలను దొంగిలించారు. టర్కీ నుండి శనివారం సాయంత్రం ఇంటికి వచ్చిన తర్వాత రామకృష్ణ బీరువా పగలగొట్టి ఉండటాన్ని గమనించాడు. అనుమానం వచ్చి బీరువాలో దాచిన విలువైన బంగారు ఆభరణాలు నగదును చూడగా కనిపించలేదు. దీంతో ఆందోళన చెందిన రామకృష్ణ పోలీసులకు పిర్యాదు చేశాడు. రామకృష్ణ పిర్యాదు మేరకు క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితుల కోసం గాలింపు చేపట్టి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నట్టు పేర్కొన్నారు. 1.58 తులాల గోల్డ్,10 లక్షల 75 వేలు, 8గడియారాలు నిందితుల దగ్గరి నుండి స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. నిందితులు ఏ1 చౌపాల్ సాగర్, ఏ2 ఆకాష్ కుమార్, ఏ3 ఆశిష్, ఏ4 అశ్విని రాజ్, ఏ5 షాలిని రాజ్, ఏ6 సక్లేన్ ఖాన్, ఏ7 చంద్రశేఖర్ గా గుర్తించినట్టు తెలిపారు.

## రజక, నాయి బ్రాహ్మణ షాపుల కరెంట్ పెండింగ్ బిల్లు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

### మోడరన్ దోబీ ఘాట్లు నిర్మించాలి...

### తెలంగాణ రజక, క్షౌర వృత్తిదారుల సంఘాలు....




సికింద్రాబాద్, జూన్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): రజక, నాయి బ్రాహ్మణ వృత్తి దారులకు ఉచిత విద్యుత్ పథకం పెండింగ్ బకాయిలు ప్రభుత్వం వెంటనే విద్యుత్ శాఖకు చెల్లించాలని, కరెంటోల్ల వేధింపులు ఆపాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం, నాయి బ్రాహ్మణ సంఘాలు డిమాండ్ చేశాయి. మంగళవారం ఉచిత కరెంటు పెండింగ్ బిల్లులు చెల్లించాలని టిఆర్వీఎస్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్లో రజక నాయి బ్రాహ్మణ సంఘాలు ధర్నా నిర్వహించాయి. ఈ ధర్నా లో క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నారం మల్లేష్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ళ ఆశయ్య లు హాజరై మాట్లాడారు. గత సంవత్సరం నర కాలంగా ఉచిత విద్యుత్ పథకానికి రజకులకు, నాయి బ్రాహ్మణులకు 230 కోట్ల విద్యుత్ బిల్లు బకాయలు ఉన్నాయని, దీంతో విద్యుత్ శాఖ అధికారులు వృత్తిదారులే బిల్లులు చెల్లించాలని తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నారని, కొన్నిచోట్ల కనెక్షన్లు కూడా తొలగించి వేస్తున్నారని, షాపు యజమానులు ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి విద్యుత్ శాఖకు బకాయి ఉన్న పెండింగ్ బిల్లుని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్తు కమర్షియల్ క్యాటగిరి ఎల్.టి 2 లో ఉండడం మూలంగా యూడిసీ, ఎల్డీసీ, అదనకు లోడ్ చార్జీల పేరుతో యూజర్ చార్జీలు వృత్తిదారులపై అదనపు భారాలు వేస్తున్నారన్నారు. కాబట్టి ఎల్టి 2 కేటగిరిని ఎల్టి 4 కేటగిరీకి మార్చాలని కోరుతున్నామన్నారు. అలాగే జీవో 94 ప్రకారం మున్సిపల్ పట్టణాల్లో మంజూరైన 141 మోడరన్ దోబీ ఘాట్ లను నిర్మించాలని, ప్రభుత్వం పథకం ఏర్పాటు చేసి నవీన లాండ్రీ షాపులు, సెలూన్ లకు 10 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. అర్హులైన రజక నాయి బ్రాహ్మణ యువకులకు రాజీవ్ యువ వికాస్ పథకం అందింపజేయాలని, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో సేవా వృత్తిదారులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, 50 ఏళ్ళు నిండిన వృత్తిదారులందరికీ ఆసరా పెన్షన్ పథకం అందించాలని, రజక నాయి బ్రాహ్మణ ఫెడరేషన్లకు పాలకవర్గం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజకృతాల సంఘం సభ్యులు నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ కేంద్రాలు



సుల్తాన్‌బజార్: మొదటి దశలో క్యాన్సర్‌ను గుర్తించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో స్క్రీనింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి డైరెక్టర్ డా.కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఎంఎన్‌జే ఆసుపత్రి వ్యవస్థాపకులు మెహది నవాజ్ జంగ్, ఎంఎన్‌జే ట్రస్ట్ పూర్వ అధ్యక్షుడు డా.ఫజల్ మెహదీల స్మారకార్థం షియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్, ట్రస్టుల ఆధ్వర్యంలో మంగళవారం కోఠిలోని ఐఎంఏ భవనంలో నిర్వహించిన 'క్యాన్సర్‌పై అవగాహన –వైద్యులకు సత్కారం' కార్యక్రమంలో డా.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మెహది నవాజ్ జంగ్ గొప్ప మానవతావాది అని కీర్తించారు. ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు డా.దిలీప్ భానుశాలి, రాష్ట్ర అధ్యక్షుడు డా.ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ.. క్యాన్సర్ బాధితులకు ఎంఎన్‌జే ఆసుపత్రి అందిస్తున్న సేవలను కొనియాడారు. 'బ్లడ్ క్యాన్సర్ –అవగాహన' తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఐఎంఏ రాష్ట్ర కార్యదర్శి డా.జక్కుల విజయరావు రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. షబ్బీర్‌అలీ మీర్జా, ఇదాయత్ అలీ మీర్జా తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన బస్సు పాస్ చార్జీలను తగ్గించాలి

### పాత చార్జీలనే కొనసాగించాలి: ఏబీవీపీ....

### ఏబీవీపీ విద్యార్థులు బస్ భవన్ ముట్టడి.. భారీ ధర్నా....



సికింద్రాబాద్, జూన్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజా రవాణాలో ప్రయాణిస్తున్న చదువుకునే విద్యార్థుల బస్ పాస్ చార్జీలు పెంచడాన్ని ఎబివిపి తీవ్రంగా వ్యతిరేకిస్తోందనీ, ఇప్పటికే విద్యార్థుల బస్ పాస్ చార్జీలు ఆకాశాన్ని అంటుతున్నాయనీ, మళ్ళీ చార్జీలను పెంచాలని చూడటం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడమేననీ, వెంటనే పెంచిన పాస్ చార్జీలను తగ్గించేలా నిర్ణయం తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. మంగళవారం పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని ఏబీవీపీ హైదరాబాద్ మహానగర కార్యదర్శి పృథ్వీతేజ, అలివేలు రాజు ల ఆధ్వర్యంలో విద్యార్థులు బస్ భవన్ ను ముట్టడించారు. భారీ ధర్నా ను నిర్వహించారు. ఈ సందర్భంగా పృథ్వీతేజ, అలివేలు రాజు లు మాట్లాడారు. ఫ్రీ బస్ కారణంగా సరిపడ బస్సులు లేక విద్యార్థులు తమ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని ఫుట్ బోర్డ్ ప్రయాణం చేస్తున్నారనీ, విద్యార్థులకు సరిపడ బస్ లు నడపడం చేత కానీ అధికారులు బస్ పాస్ చార్జీలు మాత్రం పెంచడానికి సిద్ధం అయ్యారన్నారు. ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన ఫ్రీ బస్ పథకం హామీ కారణంగా వస్తున్న నష్టాన్ని భర్తీ చేయటానికే విద్యార్థుల మీద భారం మోపడానికి సిద్ధమయిందని ఎబివిపి భావిస్తుందన్నారు. ఒక వైపు బస్సులు లేక మరోవైపు విపరీతమైన చార్జీలతో విద్యార్థులు విద్యాసంస్థలకు వెళ్ళే అవకాశం తగ్గిపోతుందని, అధికారులు బస్ పాస్ ఛార్జీలు పెంచాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని విద్యార్థులకు పాత బస్ పాస్ చార్జీలనే యధావిధిగా కొనసాగించాలని ఎబివిపి డిమాండ్ చేస్తుందన్నారు. గతంలో అనేకమార్లు విద్యార్థులు ఎక్కువ ప్రయాణించే దారుల్లో బస్ సౌకర్యం కల్పించాలని ఎబివిపి పలుమార్లు డిమాండ్ చేసినా అధికారులు చర్యలు తీసుకోలేదన్నారు. పెంచిన బస్సు పాస్ చార్జీలను తగ్గించాలని తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ ఎండి సజ్జనార్ కి వినతి పత్రం ఇచ్చినా ఇప్పటి వరకు స్పందించలేదని ఆరోపించారు. ఎండి సజ్జనర్ వెంటనే స్పందించి పెంచిన చార్జీలను తగ్గించేలా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలోని విద్యార్థులు అందరూ కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. మేము లోపలికి రావాలా సజ్జనార్ బయటకు వస్తాడా అంటూ, ఆర్టీసీ ఎండీ డౌన్లోడ్ అంటూ నినాదాలు పెద్ద ఎత్తున చేయడంతో పోలీసులు విద్యార్థులను అరెస్టు చేయబోయే క్రమంలో చిన్నపాటి ఘర్షణ వాతావరణం నెలకొంది. క్రమంలో పోలీసులు విద్యార్థుల అరెస్టు చేసి పలు పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి మెంబర్ ఝాన్సి ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు శ్రీరామ్, రాజు, కల్యాణి, కన్వీనర్లు శ్రీనాథ్, శ్యాంకిరణ్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్లు మహేష్ ,హరి ప్రసాద్,శివ కృష్ణ, జిల్లా కన్వీనర్లు అఖిల్ , బాలు,నగేష్,గోపాల్, నగర సంయుక్త కార్యదర్శి భరత్, ఓయూ అధ్యక్ష కార్యదర్శులు దృహన్ ,శివ శంకర్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ప్రణీత్, పులి రేవంత్, దినేష్, నాగేంద్ర, రాఘవేంద్ర, సాయి తేజ, ఆకాశ్ కిషోర్, క్రిష్, చరణ్, యోగేష్, మహాత్మా, రమేష్ , రాహుల్, ఆకాశ్, సాయి, నరసింహ, రఘు, మణితేజ , అభి, అఖిల్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు



కోదాడ ,జూన్ 17(వాయిస్ టుడే ప్రతినిధి) కోదాడ క్యాంపు కార్యాలయంలో కోదాడ ఎమ్మెల్యేను, జన్మదినం సందర్భంగా శాలువాతో సన్మానించి, స్వీట్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపిన కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు.ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, పద్మావతి ఆధ్వర్యంలో నియోజక వర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని అన్నారు.

## కోదాడ ఎమ్మెల్యే పుట్టినరోజు దుస్తులు పంపిణీ



కోదాడ, జూన్17. ( వాయిస్ టుడే ప్రతినిధి) కోదాడ శాసనసభ్యులు నల్లమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బీసీ మండల అధ్యక్షుడు చింతకాయల నాగరాజు ఆధ్వర్యంలో ఎంపీటీసీ ఉప్పల రజిత జానకి రెడ్డి కేక్ కట్ చేసినారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు చింతకాయల నాగరాజు రిక్షా కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటేశ్వరరావు ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు కాసర్ల బోస్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్ మండల సీనియర్ నాయకులు మండవ శ్రీను వీరభద్ర తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్య ఉన్న ప్రతి రైతుకు భూ భారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుంది

### :- రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భూ సమస్య ఉన్న ప్రతి రైతుకు భూ భారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు లో బాగంగా బీబీనగర్ మండలంలోని గుర్రాలదండి గ్రామం, వలిగొండ మండలంలోని పహిల్వాన్ పురం గ్రామంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ హాజరై , రైతులు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ సదస్సులో హాజరై రైతులతో మాట్లాడి భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలన్నారు. భూ సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. భూ సమస్య ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని, అట్టి దరఖాస్తులు నేరుగా మీ గ్రామాలలో మీ ఇంటి వద్దనే రెవెన్యూ అధికారులు దరఖాస్తులు పరిశీలించి, పరిష్కరిస్తారన్నారు. భూ సమస్యల పరిష్కారంలో భాగంగా చట్ట ప్రకారం రైతులకు మేలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పై తగిన ఆధారాలతో ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలో దరఖాస్తులు సమర్పించాలని రైతులకు సూచించారు. రైతులు ఇచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి రైతుకు న్యాయం చేయడానికి రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో మీ గ్రామాల వద్దనే భూ సమస్యలు పరిష్కరిస్తారన్నారు. భూభారతిలో దరఖాస్తు పెట్టుకుంటే రైతులు అర్జీతోపాటు పాసుపుస్తకం సమస్యలకు సంబంధించిన ఆధారాలను అధికారులకు అందజేయాలని అందజేసిన రోజే రెవెన్యూ అధికారులు మీ గ్రామంలోని పరిశీలించి కోర్టు పరిధిలో ఉన్న అర్జీల మినహా మిగతా వాటిని పరిష్కరిస్తారన్నారు. ఈ సదస్సులో సంబంధిత అధికారులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వర్షాకాలం సమీపిస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మూడు నెలలు జాగ్రత్తగా ఉండాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు




భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- వర్షాకాలం సమీపిస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వచ్చే మూడు నెలలు జాగ్రత్తగా ఉంటూ ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజున కలెక్టరేట్ సమావేశం మందిరంలో మెడికల్, మండల పంచాయతీ అధికారులు, మిషన్ భగీరథ, రెసిడెన్షియల్ పాఠశాలల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... వర్షాకాలం సమీపిస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తుగా ప్రణాళికలను రూపొందించుకొని అమలు చేయాలని తెలిపారు. గ్రామాలలో మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు అందుబాటులో ఉంటూ పిచ్చి మొక్కలను, వాటర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికపుడు శుభ్ర పర్చాలన్నారు. ఎస్సీ, ఎస్టీ , బి.సి మైనారిటీ, కె.జి.బి.వి హాస్టల్స్ లో మంచి నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేసి శుభ్రపరచాలన్నారు.ప్రతి శుక్రవారం రోజు డ్రై డే- డ్రై డే గా పాటించాలన్నారు . ప్రతి గ్రామాలలో దోమల నివారణ కోసం ఫాగింగ్ స్ప్రే చేయాలన్నారు. ముందస్తుగా ఆయిల్ బాల్స్ ను తయారు చేసి అందుబాటులో ఉంచాలన్నారు. మురుగు నీటి నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయడం ద్వారా దోమల నివారణ అరికట్టవచన్నారు. వాటర్ ట్యాంకుల పై కప్పు ఉండేలా చర్యలుతీసుకోవాలన్నారు.మెడికల్ సిబ్బంది, మండల పంచాయతీ అధికారులు సమన్వయంతో గ్రామంలో ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాలలో మంచినీటి సహాయకులు అందుబాటులో ఉండి మంచి నీటిని క్లోరినేషన్ చేసి, ట్యాంకులలో స్వచ్ఛమైన మంచి నీరును ట్యాంకులలో నింపాలన్నారు. ప్రతి గ్రామంలో ఆర్. ఓ ప్లాంట్ ఉన్నందున మంచినీటి కోసం ఆర్. ఓ ప్లాంట్ వాటర్ ను ఉపయోగించుకోవాలన్నారు. రెసిడెన్షియల్ హాస్టల్స్ ఆవరణ పరిధిలో ఉన్న చెత్త , చెదారం ఎప్పటికపుడు శుభ్రపరచలన్నారు. గ్రామాలలో డ్రైనేజ్ పైప్ లీకేజీ లేకుండా చూడాలన్నారు. వైద్య సిబ్బంది రానున్న మూడు నెలలు సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. త్రాగు నీటి పరిశుభ్రత , క్లోరినేషన్, పారిశుధ్య నివారణ వంటి అంశాలలో పంచాయతీ అధికారులు, గ్రామ నీటి అధికారులు చురుకుగా వ్యవహరించాలన్నారు. నీటి శాంపిల్ లను పరీక్షించి క్లోరిన్ స్థాయి చూడాలన్నారు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ హాస్టల్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ శోభా రాణి , జిల్లా పంచాయతీ అధికారి సునంద , జిల్లా వైద్య శాఖ అధికారి మనోహర్, మిషన్ భగీరథ అధికారి కరుణాకర్, జిల్లా వైద్య అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎం.పి. ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## రెవిన్యూ సదస్సులు రైతులు సద్వినియోగం చేసుకోవాలి : కోదాడ ఆర్డిఒ సూర్యనారాయణ

కోదాడ,జూన్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): రైతులు రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఆర్డిఒ సూర్యనారాయణ సూచించారు.మండల కేంద్రంలో రైతు వేదికలో మంగళవారం భూ భారతి రెవిన్యూ సదస్సులో ఆయన పాల్గొని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. మునగాల గ్రామంలో రైతు వేదికలో జరిగిన సదస్సుకు 145 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది అని తాహశీల్దార్ రామకృష్ణారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామారావు, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, దేవరం వెంకటరెడ్డి,యుగేందర్ రెడ్డి, ఉడుం కృష్ణ, వీరభద్రం, బీమపంగు శంకర్, శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి, పలువురు రైతులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిపిఎఫ్ వర్తింపచేయాలని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి వినతిపత్రం అందజేత

### తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ వినతి

నిజామాబాద్ రూరల్ క్యాంపు ఆఫీస్, జూన్ 17 :: తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో, ఈపీఎఫ్ నుండి జిపిఎఫ్‌కి మార్పు కోరుతూ నియమితులైన విద్యుత్ ఉద్యోగులు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. 1999 నుంచి 2004 మధ్య కాలంలో నియమితులైన ఉద్యోగులకు జిపిఎఫ్ వర్తింపజేయాలన్న డిమాండ్‌ను ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డిని జేఏసీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల వినతిని ఆమోదించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, “విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్లు, సిబ్బంది అంకితభావంతో పనిచేసి రాష్ట్ర పంటలకు నీటిని అందించడంలో కీలక పాత్ర పోషించారు. మీరు ఇచ్చిన వినతిని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ, ట్రాన్స్కో సీఎండీకి పంపిస్తాను. ప్రభుత్వం పరిధిలో 2004 వరకు జిపిఎఫ్ వర్తించుతున్న విధంగానే విద్యుత్ ఉద్యోగులకూ వర్తించాలన్న మీ అభ్యర్థనను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాను. రాష్ట్ర శాసనసభలోనూ ఈ అంశాన్ని ప్రస్తావిస్తాను” అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ రఘునందన్ మాట్లాడుతూ, “రాష్ట్ర ప్రభుత్వం మీద మాకు నమ్మకం ఉంది. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కోటి రూపాయల బీమా సాయం అందిస్తున్నారు. అలాగే ఈపీఎఫ్ నుండి జిపిఎఫ్‌కు మార్పు కూడా రాష్ట్రంలోని సుమారు 5000 మంది ఉద్యోగులకు వర్తించేటట్లు చూడాలని కోరుతున్నాం” అని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ బాలేష్ కుమార్, కో కన్వీనర్ తోట రాజశేఖర్, నాయకులు శ్రీనివాస్, శ్రీరామమూర్తి, మల్లేశ్, భాషెట్టి సురేష్ కుమార్, గంగారాం, నాయక్, రాజేందర్, చంద్రశేఖర్, శంకర్ నాయక్, సతీష్ హరికృష్ణ, బి. శ్రీనివాసు, రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు. సుమారు 200 మంది విద్యుత్ ఉద్యోగులు హాజరయ్యారు.



## క్రీడా పాఠశాలలో ఎంపిక పోటీలు

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా జూన్-17 వాయిస్ టుడే: సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల పంతొమ్మిదిన క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎం ఈ ఓ రాజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సుల్తానాబాద్ మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలకు నాలుగవ తరగతి చదువుతూ ఒకటి సెప్టెంబర్ రెండు వేల పదహారు నుండి ముప్పై ఆగస్టు రెండు వేల ఇరవై ఏడు మధ్య జన్మించిన విద్యార్థులు పాల్గొనవచ్చని అన్నారు. ఇదివరకే ఆన్లైన్లో అప్లై చేసుకున్న అభ్యర్థులు లాగిన్ అయిన రిజిస్ట్రేషన్ ఫామ్, నాలుగో తరగతి బోనఫైడ్ సర్టిఫికెట్, ఐదు పాస్ ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావాలని సూచించారు. గురువారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మండల ఫిజికల్ డైరెక్టర్లు సంధ్య శ్రీవాణి ఆసియా వెంకటేష్ ప్రణయ్ సరోజ లను 9618336976 సంప్రదించాలని తెలిపారు.

## రహదారి ప్రమాదంలో కుమారుడి దుర్మరణం

### తండ్రికి తీవ్రగాయాలు

కూసుమంచి: సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారిపై కూసుమంచి ఫ్లైఓవర్ సమీపంలో మంగళవారం జరిగిన రహదారి ప్రమాదంలో రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలేనికి చెందిన బాణోతు మణిచంద్ర నాయక్(25) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో ఇతని తండ్రి బాలాజీ నాయక్ తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని 108 వాహన సిబ్బంది చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసుల కథనం మేరకు.. బాలాజీ నాయక్, అతని కుమారుడు మణిచంద్ర నాయక్ స్కూటర్‌పై సూర్యాపేట జిల్లా మోతె మండలంలోని బుర్కచర్ల గ్రామ పంచాయతీ శివారు మేకలపాటితండాలో తమ బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లి తిరిగి వెంకటాయపాలెం వస్తున్నారు. కూసుమంచి ఫ్లైఓవర్ సమీపంలో హైదరాబాద్ నుంచి సత్తుపల్లి వెళ్తున్న ఓ వ్యాను ఇంధనం అయిపోవడంతో వాహన డ్రైవర్ వాహనాన్ని రోడ్డుపైనే ఆపి ఇంధనం కోసం సమీపంలోని బంకుకు వెళ్లాడు. స్కూటర్ నడుపుతున్న మణిచంద్రనాయక్ ఆగి ఉన్న వాహనాన్ని వెనక నుంచి ఢీకొట్టాడు. దీంతో అతని తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. వెనక కూర్చున్న తండ్రి గాయపడ్డాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



## భూభారతిలో రైతుల సమస్యలు తీరుతాయి

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డి పేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సులు ముగియడంతో పాటు రైతుల సమస్యలు తీరుతాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఈనెల 3 వ తేదీ ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు ఈ రోజుతో ముగిశాయని అన్నారు. రాచర్ల గుండారం గ్రామంలో నాయబ్ తహసిల్దార్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న భూభారతి సదస్సును పరిశీలించారు. రైతులు ఇప్పటికే పలు రకాల సమస్యలను అధికారుల దృష్టికి ఫిర్యాదుల రూపంలో తీసుకురావడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాల నుండి పరిష్కారం కాని సమస్యలు ఈ భూభారతిలో పరిష్కారం దొరికినట్లు అధికారులు చెప్పడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఎంతో మంది రైతులు రెవెన్యూ కార్యాలయం చుట్టూ మీసేవ కేంద్రాల చుట్టూ స్లాట్ బుకింగ్ కోసం తిరగడం జరిగిందని అలాంటి బాధలు ఇక ఉండవన్నారు. రిజిస్ట్రేషన్లు కూడా సులభతరమైన పద్ధతిలో చేస్తారని అన్నారు ప్రత్యేకంగా భూమికి భూ ఆధార్ నెంబర్ రావడం జరుగుతుందని కొలతలతో మ్యాపు కూడా ప్రతి వ్యక్తి భూమికి చూపెట్టడం జరుగుతుందన్నారు. ఎక్కడ భూమిలో ఇంచు భూమి కూడా ఎవరు ఆక్రమించడానికి వీలు లేకుండా ఈ భూభారతి చట్టాన్ని తయారు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, డైరెక్టర్లు సుడిగా రాజేందర్, మెండే శ్రీనివాస్, నాయకులు రాజు నాయక్, జజ్జరి దేవేందర్, శ్రీనివాస్, రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ రహదారి విస్తరణ పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. యాత్రికుల రాకపోకల నేపథ్యంలో ఈ మార్గంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు జిల్లా పోలీసు విభాగం పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ మహేష్ బి. గితే మంగళవారం స్వయంగా రంగంలోకి దిగారు. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించి, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఆయా ప్రాంతాల్లో విధుల్లో నిమగ్నమైన పోలీసు సిబ్బంది వారికి కొన్ని సూచనలు చేశారు. రహదారి విస్తరణకు అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ, యాత్రికులకు అవగాహన, ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులూ ఎదురుకాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజల క్షేమమే తమకు ప్రథమ ప్రాధాన్యమని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.



## గుండారంలో శరవేగంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన రాచర్ల గుండారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు శరవేగంగా నిర్మాణాలు పూర్తి అవుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ గ్రామాన్ని సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టు కింద గుండారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మొదటి దశ కింద 184 ఇండ్లు మంజూరు కావడం జరిగిందన్నారు. వీటిలో 105 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు బేస్మెట్ లెవెల్ నుండి స్లాబ్ వరకు నిర్మాణాలు అవుతున్నాయని అన్నారు ఇప్పటికే 22 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బేస్మెంట్ లేవలో లక్ష రూపాయల చొప్పున డబ్బులు వారి ఖాతాల్లో జమ కావడం జరిగిందన్నారు. వారం రోజుల క్రితం హౌసింగ్ పీడీ ఏఈ చైతన్యతో కలిసి గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో లబ్ధిదారులను ముఖాముఖి మాట్లాడించడం జరిగిందన్నారు. చిన్న గ్రామమైనప్పటికీ సంతోషకరమైన వాతావరణం గుండారం గ్రామంలో నెలకొంది అన్నారు. ప్రారంభం కానీట ఇండ్ల నిర్మానాలు కూడా ఒక గుత్తేదారుకు మాట్లాడి ఐదు లక్షల రూపాయల వ్యయం లోనే ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులను ఒప్పించినట్లు మాజీ ఎంపీటీసీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అయిన సూడిద రాజేందర్ సిద్ధం చేసినట్టు తెలిపారు. ఇండ్లు మంజూరు చేసిన సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ప్రభుత్వ ప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కు గ్రామస్తుల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, డైరెక్టర్ మండే శ్రీనివాస్, నాయకులు రాజు నాయక్, శ్రీనివాస్ రాథోడ్, జజ్జరి దేవేందర్, పాల్గొన్నారు.

## కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అశ్విని తానాజీ వాకడె



కరీంనగర్, జూన్ 17(వాయిస్ టుడే): కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు )గా డాక్టర్ అశ్విని తానాజీ వాకడె మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అడిషనల్ కలెక్టర్ కు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్,ఏవో సుధాకర్ పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ ను పలువురు జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచున్నందుకు మీరు గర్వపడాలి

### ప్రభుత్వ పాఠశాలల్లో మంచి వాతావరణం,మంచి బోధన ఉంటుంది

### చర్లభూత్కూర్, దుబ్బపల్లి, చామనపల్లి, నగునూర్ బడిబాటలో పాల్గొన్న సుడా చైర్మన్

### పాఠశాలల్లో పలు సౌకర్యాల కోసం హామీ




కరీంనగర్ రూరల్, జూన్ 17(వాయిస్ టుడే): కరీంనగర్ రూరల్ మండలం చర్ల భూత్కూర్,దుబ్బపల్లి,చామన్ పల్లి, నగునూర్ గ్రామాల బడిబాట కార్యక్రమాలలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలలోని కొత్తగా చేరిన విద్యార్థులు దాదాపు వంద మందికి స్వయంగా స్కూల్ బ్యాగులు అందజేశారు. పాఠశాలల్లోని అందరు విద్యార్థులు దాదాపు అయిదు వందల మందికి నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నటువంటి వాతావరణం గాని భోదన గాని వేరే దగ్గర ఉండదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు గర్వంగా చెప్పుకోవాలని స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ దేశ అభివృద్ధిలో పాలుపంచుకున్న వారు దాదాపు అందరూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించినవారేనని నరేందర్ రెడ్డి గుర్తుచేశారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాలను పొందుతూ రాబోయే రోజుల్లో మంచి ఫలితాలు సాధించాలని నరేందర్ రెడ్డి ఆకాంక్షించారు. చర్లభుత్కూర్, దుబ్బపల్లి,చామన్ పల్లి, నగునూర్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య బాగానే ఉందని స్థానిక నాయకుల సహకారంతో పాటు ప్రధానోపాధ్యాయుల మరియు ఉపాధ్యాయుల సహకారం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణం కోసం ఇతర సౌకర్యాలకోసం ప్రధానోపాధ్యాయులు సుడా చైర్మన్ కు విజ్ఞాపన పత్రాలు అందజేశారు. సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభించడానికి కృషి చేస్తానని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. చర్లభూత్కూర్ పాఠశాలలో ఈజీయస్ నిధులతో నూతన ప్రహరీ గోడ మరియు గేటు నిర్మాణ పనులకు సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో ఎంఈవో రవీందర్,ఎంపిడివో సంజీవ రావు,కంరెడ్డి రాంరెడ్డి, సాయిని తిరుపతి, పెంచలా లక్ష్మన్ రావు,నరేష్ రెడ్డి,నారాయణ గౌడ్, స్వామి గౌడ్, ప్రశాంత్ రెడ్డి,అల్వల శ్రీకాంత్, అల్వల ప్రశాంత్,జగ్గని కనకయ్య, బుర్ర గంగయ్య, దీకొండ గంగయ్య,రాజు, తాండ్ర లక్ష్మన్, శేఖర్,రాజేష్ కన్నా,అధ్యాపకులు బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు అందరికీ రైతు భరోసా వెంటనే చెల్లించాలి

### కౌలు రైతులకు భూమి లేని వారికి ఇచ్చిన హామీ ప్రకారం యాసంగి వర్షాకాలంతో కలిపి 12 వేల రూపాయలు చెల్లించాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము.



ఇల్లందకుంట జూన్ 17 (వాయిస్ టుడే): రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు రైతు భరోసా మరియు కౌలు రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి పంటకు చెల్లించాల్సిన 6000 రూపాయలు వెంటనే చెల్లించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం రోజు ఇల్లందకుంట లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, రైతులతో పాటు , కౌలు రైతులకు, భూమి లేని కూలీలకు, తక్షణం రైతు భరోసా కింద యాసంగి వర్షాకాలం సీజన్ కు కలిపి 12000 వేల రూపాయలు వారి ఖాతాలో జమ చేయాలని రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని 2024 వానకాలం సీజన్ లో ఇవ్వలేదు ఎకరంకు రూ. 7,500 ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.6000లకు తగ్గించిది అన్నారు. 2025 యాసంగి సీజన్ లో 53.4 లక్షల మందికి రూ.4.366ల కోట్లు 72 లక్షల ఎకరాలకు మాత్రమే చెల్లించారు. ఆ తర్వాత చెల్లింపులు చేయలేదు అని అన్నారు. అందులో కౌలు రైతులకు వ్యవసాయ కూలీల ఊసే లేదు అని అన్నారు. 2025’ 26 ఈ సంవత్సర వానకాలానికి 70 లక్షల మంది రైతులకు రూ.7,320 కోట్లు రైతు భరోసా కింద చెల్లించాలని లేనియెడల రైతు సంఘాలు, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలను, కలుపుకొని ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల అడ్డగోలు ఫీజుల వసూళ్ల పై మండల విద్యాధికారి ఫిర్యాదు



హుజురాబాద్ జూన్ 17 (వాయిస్ టుడే): ప్రైవేటు పాఠశాలలు అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, నిబంధనలు పాటించడం లేదని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. ఎల్‌కేజీ నుంచి పదో తరగతి వరకు పాఠశాల ఫీజుల వివరాలను తప్పనిసరిగా బోర్డుపై ప్రదర్శించాలని ఆప్ నాయకులు డిమాండ్ చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు మైఖేల్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,అనేక ప్రైవేటు పాఠశాలలకు క్రీడా మైదానాలు లేకపోయినా,వాటిని ఉన్నట్లుగా చూపిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు ఈ అక్రమ వసూళ్లను పట్టించుకోవడం లేదని,దీనిపై తక్షణమే విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్ నాయకులు మైఖేల్ శ్రీనివాస్ గౌడ్‌తో పాటు బీజేపీ నాయకులు జంపాల రాజు కూడా పాల్గొన్నారు. ప్రైవేటు పాఠశాలల ఆగడాలపై చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.



## ఇంటిగ్రెటెడ్ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధా

చిగురుమామిడి (వాయిస్ టుడే): ఇంటిగ్రెటెడ్ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధా తెలిపారు. మంగళవారం చిగురుమామిడి మండలం నవాబుపేటలో కరీంనగర్ జిల్లా ఐసిటిసి హెచ్ఐవి మొబైల్ టీమ్ ఆధ్వర్యంలో గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి హాజరైన కరీంనగర్ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధా మాట్లాడుతూ ఇంటిగ్రెటెడ్ వైద్య శిబిరాలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ తరపున జూన్ 2వ తేది ప్రారంభించిదన్నారు. ఇంటిగ్రెటెడ్ ఉచిత వైద్య శిబిరాలలో హెచ్ఐవి, షుగర్, టిబి, థైరాయిడ్, బిపి మొదలైన రక్త పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచిత మందులు పంపిణీ వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నవాబుపేటలో నిర్వహించిన వైద్య శిబిరంలో 270 మందికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించిన ఉచిత మందుల పంపిణీ చేశామని నవాబుపేట పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ లక్ష్మిప్రసన్న తెలిపారు. ఈ వైద్య శిబిరంలో చిగురుమామిడి వైద్యాధికారి డాక్టర్ ప్రెసిల్లా, కరీంనగర్ ఐసిటిసి మొబైల్ టీమ్ కౌన్సిలర్ బి మహిపాల్, ఎండి ఇబ్రహీం, డి శ్రీనివాస్, డాక్టర్ నిహారిక, డాక్టర్ సంతోష్, హెల్త్ సూపర్ వైజర్ పద్మ, స్టాఫ్ నర్స్ సుజాత, దీపిక, ఎఎన్ఎంలు జి. రాణి, వై కవిత, నిర్మల జ్యోతి, సరస్వతి, మమత, ఆశా కార్యకర్తలు పి స్వరూప, కవిత, కల్పన, సుగుణ, శోభ,ఇతర వైద్య బృందం, పంచాయతీ కార్యదర్శి బి. సంపత్ పాల్గొన్నారు.

## కరీంనగర్ జడ్పీ కార్యాలయంలో లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారులు

### కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఏసీబీ



కరీంనగర్, జూన్ 17(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయంలో లంచం ఉదంతం చోటు చేసుకుంది. వాహన బిల్లుల చెల్లింపుకు సంబంధించి రూ.8వేల లంచం తీసుకుంటున్న ముగ్గురు అధికారులపై ఏసీబీ అధికారులు దాడి నిర్వహించి ఇద్దరిని పట్టుకున్నారు. ఏసీబీ సమాచారం మేరకు,అసిస్టెంట్ ఇంజినియర్ శరత్, సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్ లు రూ.8,000 లంచం తీసుకుంటుండగా అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. ఘటనపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టినట్టు ఏసీబీ అధికారులు వెల్లడించారు. ఇలాంటి ఘటనలతో ప్రభుత్వ శాఖల్లో పారదర్శకతపై ప్రజల్లో తిరుగుబాటు భావనలు వ్యక్తమవుతున్నాయి.

# విద్యార్థి నాయకుడు ఆదిత్య పై హత్యాయత్నం చేసిన గూండాలను వెంటనే అరెస్టు చేయాలి

### ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాల్యాల రాకేష్



కరీంనగర్, జూన్ 17(వాయిస్ టుడే): ఏబీవీపీ కరీంనగర్ నగర శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఆదిత్య పైన దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తూ స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాల్యాల రాకేశ్ మాట్లాడుతూనిత్యం విద్యారంగ సమస్యలపై దేశ సమస్యలపై సామాజిక సమస్యలపై పోరాటం చేసే ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య పై రాజ్యాంగ వ్యతిరేక గూండాలు దాడి చేయడం బాధాకరం అన్నారు. కొన్ని దుష్ట శక్తులకు మొదటి నుండి రాజ్యాంగం పైన ప్రజాస్వామ్యం పైన నమ్మకం లేదన్నారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆదిత్య రాజ్యాంగ వ్యతిరేక శక్తుల చర్యలను ప్రశ్నించినందుకు ఆయన పైన పదునైన ఆయుధాలతో హత్యాయత్నం చేయడం దారుణం అన్నారు రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని చెప్పినందుకు ఆదిత్య పై హత్యాయత్నం చేయడాన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఆదిత్య రాజ్యాంగ బద్దంగా, ప్రజాసామ్యయుతంగా పనిచేయడమే పాపమా? అని ప్రశ్నించారు. ఎబివిపి కార్యకర్తలు ఎప్పుడూ కూడా తుపాకులకు,తాటాకు చప్పట్లకు భయపడరు. ఇలాంటి రాజ్యాంగ వ్యతిరేక శక్తుల వల్ల ఈ రాష్ట్రంలో 42 మంది కార్యకర్తలు బలి అయినప్పటికీ ఎక్కడ ధైర్యం వదలకుండా విద్యార్థి లోకం కోసం ఇంకా ఎక్కువ పని చేసే ఏకైక విద్యార్థి సంస్థ అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ అన్నారు. అలాగే వెంటనే దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలని కమిషనర్ కు విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. పోలీసులకు పూర్తి సహకారం అందిస్తాం అన్నారు. ఘటన జరిగి వారం రోజులు అవుతున్నప్పటికి నిందితులు దొరకకపోవడం సిగ్గుచేటు. మంత్రి ఇలాకాలో ఇలా జరిగిన కూడా స్పందించకపోవడం సిగ్గుమాలిన చర్య గా భావిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అన్నాడి శ్రీవర్ధన్,గోస్కుల విఘ్నేష్ జోనల్ ఇంచార్జి లు యోగేష్,విష్ణు వంశీ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

**అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సమ ప్రాధాన్యత**

**విద్యా, వైద్య, వ్యవసాయ రంగాలకు పెద్ద పీట**

**భూపాలపల్లికి రైల్వే స్టేషన్,**
**నవోదయ పాఠశాల ఏర్పాటుకు కృషి**

**బీజేపీ నుండి దేశానికి విముక్తి కల్పించాలి**

**రాహుల్ గాంధీ గారిని ప్రధాన మంత్రి చేయాలి**



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజా పాలన కొనసాగిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. భూపాలపల్లి మండలం మంజూర్ నగర్, చిట్యాల మండలం నవాబుపేట , ఘనపురం మండలం ధర్మారావుపేటలో నూతనంగా నిర్మించనున్న మూడు విద్యుత్ సబ్ స్టేషన్ల శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలు కూడా నెరవేర్చడమే అందుకు నిదర్శనమని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, పేద బడుగుబలహీన వర్గాల ప్రజలకు ప్రతీ ఒక్కరికి సమ ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ, పేద ప్రజల స్వంత ఇంటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని వెల్లడించారు. గత 10ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. భూపాలపల్లి లో రైల్వే స్టేషన్ ఏర్పాటుకు అలాగే జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయ ఏర్పాటుకు నా వంతు కృషి చేస్తానని ఎంపీ కావ్య హామీ ఇచ్చారు. భూపాలపల్లి జిల్లా అభివృద్ధికి మంత్రులు బట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే సూచనల మేరకు నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ నిధులు కేటాయిస్తానని తెలిపారు. రానున్న రోజులలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికునిలా పని చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను అవమానించే బీజేపీ నుండి దేశానికి విముక్తి కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశంలో ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలను, మహిళలను, చిన్నపిల్లలను అణచివేయాలని మోడీ, అమిత్ షా చూస్తున్నారని కావ్య ఆరోపించారు. ఆపరేషన్ సిందూర్ ఎందుకు మెదలు పెట్టారో, ఎందుకు ఆపేసారో తెలియదని, అమెరికా ప్రెసిడెంట్ చెబితే యుద్ధం ఆపే దుస్థితిలో ఉన్నామని అన్నారు. మన దేశాన్ని మనమే కాపాడుకోవాలని అందుకు రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే ఏకైక మార్గమని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి, టీఎస్ ఎన్పిడిసిల్ సీఎండి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ జిల్లా జర్నలిస్ట్స్ పిల్లలకు ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ

**వరంగల్ జిల్లా కలెక్టర్, డీఈఓకు కృత్ణతలు తెలియజేసిన టీఎస్ జేయూ**

వరంగల్ ( వాయిస్ టుడే )జూన్ 17: వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్స్ పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీఎస్ జేయూ వరంగల్ జిల్లా నాయకులు జిల్లా కలెక్టర్ నీ కోరగా తక్షణమే జిల్లా కలెక్టర్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ని కల్పించాలంటూ వరంగల్ జిల్లా డిఈఓ జ్ఞానేశ్వర్ కి తెలియపరచారు. వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం నాడు వరంగల్ జిల్లా డీఈఓ ఎం. జ్ఞానేశ్వర్ జర్నలిస్ట్స్ పిల్లలకి రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ కాపీని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (TSJU) నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్ జేయు వరంగల్ జిల్లా నాయకులు వరంగల్ జిల్లాలో పనిచేస్తున్నటువంటి వర్కింగ్ జర్నలిస్ట్స్ పిల్లలకి ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ కాపీని ఇవ్వడం పట్ల వరంగల్ జిల్లా కలెక్టర్ మరియు డీఈఓ కి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**పెంబర్తిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ లబ్ధిదారులకు సూచించారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామంలో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులు స్లాబ్ నిర్మాణాలు, రూఫ్ లెవెల్, బేస్మెంట్ లెవెల్ వరకు చేరుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు జిల్లా కలెక్టర్ పరిశీలించి లబ్ధిదారులను పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణ పనులను ఏ విధంగా చేయిస్తున్నారని, మేస్త్రీలు ఇంటి నిర్మాణానికి ఎంత తీసుకుంటున్నారు, నిర్మాణ పనులను ఎప్పటి వరకు పూర్తి చేస్తారని, ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఫోటో క్యాప్చర్ చేస్తున్నారా అని లబ్ధిదారులు స్వరూప, రజిత, నిర్మల, అరుణ, సమ్మక్క, మంజుల, సులోచన, రాజేశ్వరిలను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు దశలవారీగా బిల్లులు అందుతాయని, కాబట్టి లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గృహనిర్మాణ శాఖ పిడి రవీందర్, డీఈ సిద్ధార్థ నాయక్, డిప్యూటీ తహసిల్దార్ రహీం పాషా, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.



## భూ నిర్వాసితులకు నష్టపరిహారం పంపిణీ

**ఇప్పటి వరకు మొత్తం 150 మందికి చెక్కులు అందజేశాం: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా:వేములవాడ పట్టణంలో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు నష్ట పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాధాబాయి చెక్కులు పంపిణీ చేశారు. ఇప్పటిదాకా వేములవాడలోని 150 మందికి చెక్కులు అందజేసినట్లు ఆర్డీవో తెలిపారు. వేములవాడ లోని ఇంకా చాలా మంది నష్టపరిహారం చెక్కులు తీసుకునేందుకు సుముఖంగా ఉన్నారని, వారికి అందజేస్తామని ఆర్డీవో చెప్పారు.

## 5 ఏళ్ల లోపు చిన్నారులను అంగన్వాడీలో చేర్పించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: 3 నుంచి 5 ఏళ్ల లోపు పిల్లలందరిని తల్లిదండ్రులు దగ్గరలోని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ హనంకొండ జిల్లా, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి అధ్యక్షతన 49వ డివిజన్ జులైవాడ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన అమ్మ మాట – అంగన్వాడి బాట ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో అంగన్వాడి సెంటర్ కి పిల్లల్ని పంపించినట్లయితే వారిలో శారీరక పెరుగుదలతో పాటు మానసిక, సామాజిక, మేధో అభివృద్ధి కూడా జరుగుతుందన్నారు. అంగన్వాడీ టీచర్స్ అందరూ చిత్తశుద్ధితో న్యూ కరికులమ్ ప్రకారం ఫాలో అవుతూ పిల్లలని అంగన్వాడీ కేంద్రం పూర్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి మాట్లాడుతూ ఉదయం 9 గంటలకే అన్ని అంగన్వాడీ కేంద్రాలలో బెల్ మోగించి ప్రీస్కూల్ కార్యక్రమాలని న్యూ టైం టేబుల్, సిలబస్ ద్వారా నిర్వహిస్తూ ప్రీస్కూల్ నమోదు, హాజరు ను పెంచి, పిల్లలని సాయంత్రం నాలుగు గంటల వరకు అంగన్వాడీ సెంటర్లోనే ఉంచవలసిందిగా కోరారు. ఆరోగ్యలక్ష్మి ద్వారా అందించే ఒక పూట సంపూర్ణ భోజనాన్ని గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాలలోనే తినేలాగా సూచించారు.

స్థానిక 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా అంగన్వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలని, ఒక గర్భిణీ గా ఉన్నప్పటి నుంచి అంగన్వాడి సెంటర్స్ లో నమోదు చేసుకొని, అంగన్వాడీ సర్వీసెస్ అన్ని అందుకుంటూ పుట్టిన బిడ్డకి ఐదు సంవత్సరాల వయసు వచ్చేవరకు కూడా అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడీ టీచర్ల చే సంరక్షించబడుతుందని తెలియజేశారు. అదేవిధంగా వారి కూతురైన ఆధ్యా పటేల్ మూడు సంవత్సరాలు పాపని కూడా అంగన్వాడి కేంద్రంలో జాయిన్ చేయడం జరిగింది. 30 మంది మూడు సంవత్సరాల నిండిన పిల్లలకి జిల్లా కలెక్టర్, 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారునిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ హనుమకొండ సిడిపిఓ ఎం.విశ్వజ, సూపర్వైజర్స్ వి.రాజలక్ష్మి, ఎం.జ్యోతి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ డి. ప్రీతి, డిహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ డి. కళ్యాణి అండ్ స్టాప్, సఖి అడ్మిన్ హైమావతి అండ్ స్టాఫ్, అంగన్వాడీ టీచర్లు ఎం.ప్రసన్న, రమాతార , అంగన్వాడి హెల్పర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి లబ్ధిదారులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు టై,బెల్టులు పంపిణీ అభినందనీయం

**తొర్రూరు విద్యాశాఖాధికారి బుచ్చయ్య**

తొర్రూరు, జూన్ 17 వాయిస్ టుడే : మండలంలోని మాటేడు గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా టై, బెల్టులను పంపిణీ చేయడం అభినందనీయమని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు.వెలికట్ట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు మాలోత్ సునీత రాజేందర్ సహకారంతో మంగళవారం విద్యార్థులకు టై, బెల్టులను అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ బుచ్చయ్య మాట్లాడుతూ పేద విద్యార్థులకు సునీత రాజేందర్ అండగా నిలిచి టై బెల్టులను అందించడం సంతోషకరమన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. విద్యార్థుల తల్లదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలోనే చేర్పించాలని అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి శుభ్రత పాటించాలి సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జె ఉప్పలయ్య, ఎపీసి ఛైర్మెన్ యాకమ్మ, రజని, సరిత, సంధ్య, ఉమేశ్, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

తొర్రూరు, జూన్ 17 వాయిస్ టుడే : మండలంలోని వెలికట్ట శివారు టీక్యా తండా గ్రామంలో నేతావత్ వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు మాలోతు సునీత రాజేందర్ సహకారంతో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సీ రెడ్డిల సహకారంతో సంక్షేమ పథకాలు సక్రమంగా అదే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు జాటోత్ మొగిలి, నాయకులు రాం లాల్ నాయక్, సాగర్,సరేందర్,యాకూబ్, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి

**సిపిఎం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు**

తొర్రూరు, జూన్ 17 వాయిస్ టుడే : అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద రిలే నిరాహార దీక్షలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి,జిల్లా కమిటీ సభ్యుడు మహమ్మద్ యాకూబ్, సిపిఎం నాయకులు సంయుక్తంగా మాట్లాడుతూ తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక దుబ్బ తండా సమీపాన గత ప్రభుత్వం అర్హులైన నిరుపేదల కోసం 280 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇండ్లను అర్హులైన పేదలకు ఇవ్వకుండా పూర్తిగా విస్మరించిందని తెలుపుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు ఇవ్వాలని గతంలో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ వారు స్పందించకపోవడం బాధాకరమని పేర్కొంటూ అర్హులైన నిరుపేదలకు ఇండ్లను పంపిణీ చేయాలనే ఉద్దేశంతో నిరుపేదలతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను మూడు రోజుల పాటు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంటనే స్పందించి అర్హులను గుర్తించి నిర్మించి ఉన్న 280 ఇళ్లను తక్షణమే నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరుతూ లేని ఎడల దశలవారీగా నిరసన కార్యక్రమాలు ధర్నాలు,రాస్తారోకోలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల వెంకటేశ్వర్లు, పార్టీ మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీను, దొనక దర్గయ్య, మార్క సాంబయ్య, శోభ, కడుదుల శ్రీలత, రెడ్డబోయిన అరుణ, కుర్ర వరలక్ష్మి, ఎండి అమీనా, సరోజ, ఎండి షమీనా, రాయగిరి పద్మావతి, రెడ్డబోయిన యాకమ్మ, కొమ్మనబోయిన యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో వాంగ్మూలం ఇచ్చిన పీసీసీ అధ్యక్షుడు



కరీంనగర్, జూన్17(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్ లో ఎమ్మెల్సీ, పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తన వాంగ్మూలం ఇచ్చారు. మహేష్ కుమార్ గౌడ్ తో రాష్ట్ర మాజీ మార్కెఫెడ్ అధ్యక్షుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి పాల్గొన్నారు.



## అంగన్వాడిలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

తిమ్మాపూర్,జూన్17(వాయిస్ టుడే): తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండి కాలనీలో గల అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ కరీంనగర్ రూరల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఝాన్సీ హాజరయ్యారు. అంగన్వాడి కేంద్రంలో మొక్కలు నాటారు. అనంతరం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీలో చేరిన 20 మంది పిల్లల చేత అక్షరాలు దిద్దించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు ధీటుగా అంగన్వాడీ కేంద్రాల్లో బోధిస్తున్నామని, శిక్షణ పొందిన టీచర్లు నూతన సిలబస్ ప్రకారం పూర్వ ప్రాథమిక విద్య నేర్పిస్తున్నారని తెలిపారు. ప్రతిరోజు పోషకాహారం అందించడంతోపాటు ఆటపాటలతో విద్యను అందించే అంగన్వాడి కేంద్రాల్లో మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లల్ని చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మండల విద్యాధికారి శ్రీనివాస్, సిడిపిఓ శ్రీమతి, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



## పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్య

**వ్యక్తిగత శ్రద్ధ, అత్యుత్తమ బోధన, మంచి ఫలితాలు..**

**కళాశాలలో చేరాలని విద్యార్థులకు లెక్చరర్ల పిలుపు...**

చిగురుమామిడి (వాయిస్ టుడే): ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పైసా ఖర్చు లేకుండా ఇంటర్ విద్య పూర్తి చేయవచ్చుని, వ్యక్తిగత శ్రద్ధ, అత్యుత్తమ బోధన, మంచి ఫలితాలు సాధించడమే ప్రభుత్వ జూనియర్ కళాశాల లక్ష్యమని చిగురుమామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ జనార్ధన్ తెలిపారు. మంగళవారం విలేకరులతో కళాశాల లెక్చరర్లు మాట్లాడుతూ పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు సొంత భవనం అన్ని సౌకర్యాలు కల్గిఉన్న చిగురుమామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని మండలంలోని 17గ్రామాల్లో లెక్చరర్ల బృందం విద్యార్థుల ఇండ్ల వద్దకు వెళుతూ తల్లిదండ్రులకు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ 2025-2026కు గాను అడ్మిషన్లను తీసుకుంటూన్నట్లు చెప్పారు. ప్రైవేటుకు దీటుగా తమ ప్రభుత్వ కళాశాలలో బోధన నిర్వహిస్తూన్నట్లు చెప్పారు. కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ప్రతి విద్యార్థికి ఉపకార వేతనాలు, ప్రతిరోజు స్టడీ అవర్, వారం వారం పరీక్షల నిర్వహణ, బస్సు సౌకర్యం, విశాలమైన తరగతి గదులు, అన్ని హంగులతో గ్రంథాలయం ఏర్పాటు, సాంస్కృతిక సామాజిక సాహిత్య అంశాలలో అవగాహన పోటీలు, ప్రతిరోజు సాయంత్రం నిర్వహణ, విశాలమైన స్థలంలో అన్ని హంగులతో కళాశాల భవన నిర్మాణం మండల కేంద్రంలో ఉందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. పూర్తి వివరాల కోసం చిగురుమామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృంధాన్ని సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సంపత్ కుమార్, మహేందర్, కృష్ణమోహన్, అనిత, స్వరూప రాణి, గోవర్ధన్ రెడ్డి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## కోరపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ముందు రాస్తారోకో చేసిన గ్రామస్తులు

జమ్మికుంట జూన్ 17 (వాయిస్ టుడే): జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో గత 15 సంవత్సరాల నుండి జరుగుతున్న అక్రమ భూ కబ్జాల విషయంపై బోయిని సమ్మయ్య అనే వ్యక్తి చేస్తున్న భూకబ్జాల విషయంలో తను ఒక గుంట మీద కూడా మోకపై లేకున్నా నేడు సుమారు 20 నుండి 30 ఎకరాల మధ్యలో భూమిని తన పేరు మీద, తన కుటుంబ సభ్యుల పేర్ల మీద, తన అనుచరుల పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేపించుకోవడం జరిగిందని,ఇందులో అసలు విషయం ఏమిటంటే గత కొన్ని సంవత్సరాల క్రితం వచ్చినటువంటి సాదా బైనమా ఆర్ ఓ ఆర్ చట్టం కింద ఏదైతే పట్టాలు చేపించారో అదే క్రమంలో అప్పుడున్న అధికారులతో కుమ్మక్కై కేవలం 13బి తయారుచేసుకొని సుమారు 22 నుండి 30 ఎకరాల మధ్యలో భూమిని చాలా విలువైన భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ముఖ్యంగా ఇందులో అంబేద్కర్ ఆట స్థలం ఒక ఎకరం, చర్చి ప్రార్ధన మందిరం మరియు ఇతర విలువైన భూములు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ధరణి చట్టంలో ఈ అక్రమ రిజిస్ట్రేషన్ లపై భూబాధితులు పోరాడి అలిసిపోయారు. వారికి ఏం దిక్కుతోచని స్థితిలో రేవంత్ రెడ్డి సర్కార్ లో భూభారత్ అనే కొత్త చట్టం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది ఈ సందర్భంగా కోరపల్లి, వెంకటేశ్వర్ల పల్లి గ్రామాలకు సంబంధించిన ఎవరైతే ఉన్నారో వారు, చర్చి ప్రార్థన మందిరం అయినటువంటి భూమిని కూడా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది. ఈ విషయంపై మంగళవారం రోజున కోరపల్లి గ్రామంలో నిర్వహించినటువంటి భూభారత్ సదస్సులో బాధితులు అందరూ కలిసి తమ తమ సమస్యల మీద జమ్మికుంట మండల తహసిల్దార్ కి దరఖాస్తులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు సంపత్ , ఈశ్వర్, పుల్లూరు పోచయ్య, ఐలయ్య , అనిల్ , ప్రభాకర్, భాస్కర్ ,గిరవెన శ్రీనివాస్, కొమురయ్య తిరుపతమ్మ ,కవిత ,లక్ష్మి పూలమ్మ , సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరలతో చేతినిండా ఉపాధి





**గడువులోగా మొదటి చీర అందించాలి**

**రెండో చీర ఆర్డర్ కు సిద్ధం కావాలి**

**బతుకమ్మ చీరల బకాయిలు 280 కోట్లు చెల్లించాం**

**రూ. 50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు చేసాము**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తితో చేతినిండా పని కల్పిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్లలోని గణేష్ నగర్ లో ఉన్న మామిడాల నారాయణ, కొండ సుభాష్ కు మరమగ్గాల యూనిట్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత జౌళి, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి మంగళవారం చీరల ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు.

ఈ సందర్భంగా వారు కార్మికులతో మాట్లాడారు. వేముల శ్రీనివాస్, మెరుగు శ్రీనివాస్ తదితర కార్మికులతో ప్రిన్సిపల్ సెక్రటరీ, కలెక్టర్ మాట్లాడారు. ప్రతి రోజు ఎన్ని మీటర్ల చీర ఉత్పత్తి చేస్తున్నారని? వారానికి ఎంత ఆదాయం వస్తుందని? అడిగి తెలుసుకున్నారు. చీరల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బంది ఎదురవుతున్నాయని ఆరా తీశారు. తమకు ప్రతివారం రూపాయలు 4000 నుంచి 5000 వరకు ఆదాయం వస్తుందని కార్మికులు వారి దృష్టికి తీసుకెళ్లారు.

అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి, కార్మికులను ఆదుకునేందుకు చేతినిండా పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. ఇందులో భాగంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇందిరా మహిళ శక్తి కింద చీరల ఉత్పత్తి ఆర్డర్లు అందించామని తెలిపారు. కార్మికులు, ఆసాములు కోరిన విధంగా ధర నిర్ణయించామని వెల్లడించారు.

ఇందిరా మహిళా శక్తి చీరలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని కార్మికులు, ఆసాములకు దాదాపు 8 నెలల పాటు ఉపాధి లభిస్తుందని తెలిపారు. గతంలోని బతుకమ్మ చీరల బకాయిలు దాదాపు 280 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా దశాబ్దాల కల నెరవేరుస్తూ వేములవాడలో రూపాయలు 50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అవసరమైన యార్న్ అంతా అక్కడ అందుబాటులో పెడుతున్నామని తెలిపారు. ఇతర ప్రభుత్వ శాఖ ఆర్డర్లు సిరిసిల్లకు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో కార్మికులు ఉపాధి లేక ఇబ్బంది పడేవారు అని ఇప్పుడు చేతినిండా పని ఉంటుందని స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆర్డర్లను ఆసాములు, కార్మికులు సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. సెస్ పరిధిలోని బ్యాక్ బిల్లింగ్ సమస్య కోర్టు పరిధిలో ఉందని దానిపై త్వరలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇతర మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా చేనేత జౌళి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య మాట్లాడారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు అవసరమైన ఆర్డర్లన్నీ రాష్ట్ర ప్రభుత్వం తరపున అందజేస్తున్నామని తెలిపారు. కార్మికులకు ప్రతివారం రూపాయలు 4000 నుంచి 5000 వరకు ఆదాయం వస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇందిరా మహిళల శక్తి చీరల ఆర్డర్ పొందిన వారు మొదటి చీర ఉత్పత్తిని త్వరగా పూర్తి చేసి అందజేయాలని సూచించారు. రెండో చీర ఆర్డర్ కు సిద్ధం కావాలని పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.



## 11 ఏళ్ళ నరేంద్ర మోడీ సుపరిపాలన మన దేశానికి శ్రీరామరక్ష


జమ్మికుంట జూన్ 17 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణ బి జె పి అధ్యక్షుడు కొలకాని రాజు అధ్యక్షతన మంగళ వారం రోజు జమ్మికుంట పట్టణంలోని 23వ వార్డు మురళి టాకీస్ దగ్గర నరేంద్ర మోడీ 11 ఏళ్ళ సంకల్ప సభ నిర్వహించారు, దీనికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుకొండా నాగేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు, కొలకాని రాజు, నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలనలో ప్రపంచంలోనే అతిపెద్ద 4వ ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, కరోనా కాలం నుండి ఉచిత రేషన్ బియ్యం దేశ ప్రజలకు ఇస్తుందని, ఇప్పుడు రానున్న వర్షాకాలం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఒకేసారి మూడు నెలల ఉచిత రేషన్ బియ్యం ఇస్తున్నారని, దేశంలో పేద ప్రజలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజనా పథకం కింద ఇళ్లు కట్టించి ఇస్తున్నారని, మన తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కూడా ఉందని తెలిపారు, రైతులకు ప్రధానమంత్రి కిసాన్ పథకం ద్వారా సంవత్సరానికి ఆరు వేల రూపాయలు, దేశం, దేశ భద్రతకు తోలి ప్రాధాన్యత ఇస్తూ సంచలనాత్మక నిర్ణయాలు తీసుకుని, వాటిని అమలు చేయడం కేవలం మోడీ కే సాధ్యామని అన్నారు. ఆర్టికల్ 370 మరియు 35ఎ రద్దు చేయడం ద్వారా భారత రాజ్యాంగ వ్యవస్థలో పూర్తిగా భాగమైన జమ్మూ కాశ్మీర్, ట్రిపుల్ తలాక్ రద్దు, పెద్ద నోట్ల రద్దు, మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా ద్వారా దేశంలో సరికొత్త ఇండస్ట్రీ పాలసీ తీసుకువచ్చి స్వదేశీ పరిజ్ఞానంతో యుద్ధ విమానాలు, అణు ఉత్పత్తి, ఆయుధాల తయారీ తో దేశానికి శ్రీరామరక్ష గా పరిపాలన సాగిస్తున్నారని, కరోనా వాక్సిన్, అయోధ్య రామ మందిరం, బులెట్ ట్రైన్, వందే భారత్ రైల్లు, పారిశ్రామిక రంగానికి ప్రోత్సాహకం అందిస్తుంది, పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కాశ్మీర్ పాహల్గామ్ లో భారతీయ హిందువులను మతం అడిగి మరీ చంపిన చర్యను యావత్ భారత దేశం ముక్తకంఠంతో ఖండించిందని, నరేంద్ర మోడీ ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్ లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసి, వందల మంది ఉగ్రవాదులను మట్టుబెట్టారని, కేవలం ఒక ఆపరేషన్ సింధూర్ కే భయపడి పాకిస్థాన్ మన దేశ సైనికులతో కాల్పుల విరమణకు సహకరించాలని ప్రాధేయపడిందని గుర్తు చేశారు, ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, గుర్రాల వెంకట్ రెడ్డి, ఆకుల రాజేందర్, శీలం శ్రీను, జీడి మల్లేష్, బచ్చు శివన్న, పల్లపు రవి, కైలాసకొటి గణేష్, మోడం రాజు, మోతె స్వామి, కొమ్ము అశోక్, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్, యాంసాని సమ్మయ్య, నిరుపరాణి, కేస స్వరూప స్వరూప, కొండ్ర సులోచన, కనుమల్ల లక్ష్మి, రాంపెల్లి రజిత, తిరుమల, శోభ, అప్పాల రవిందర్, కురిమిల్ల అశోక్, కొండపర్తి ప్రవీణ్, పొనగంటి రవి, ఉడుగుల మహేందర్, ముకుందా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

### డాక్టర్. ఊర రామ్మూర్తి యాదవ్



సూర్యాపేట ,జూన్ 17(వాయిస్ టుడే ప్రతినిధి) రైతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని ముమ్మాటికిపి కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని ప్రముఖ డాక్టర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో కనివిని ఎరుగని రీతిలో రైతు భరోసా 9 వేల కోట్లను రైతుల ఖాతాలో 9 రోజుల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు కోటి 49 లక్షల ఎకరాల సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని తెలిపారు. రైతుల కోసం రైతు భరోసా, రైతు భీమా రుణమాఫీ, ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని 8 లక్షల వేల కోట్ల అప్పుల ఊబి లోకి నెట్టిందని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తూ ప్రజలను ఆదుకుంటుందని స్పష్టం చేశారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలో 50వేల ఉద్యోగాలను అందించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విద్యా, వైద్యం కు పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలంతా అండగా ఉంటున్నారని తెలిపారు. సన్న బియ్యం పంపిణీతో కొత్త చరిత్రకు కాంగ్రెస్ ప్రభుత్వం పునాది వేసింది అన్నారు. ఫోన్ టాంపరింగ్ ఈ ఫార్ములా కార్ రేస్ లతో బి ఆర్ ఎస్ పార్టీ సతమతమవుతుందని ఆరోపించారు. టిఆర్ఎస్ త్వరలో రద్దు కావడం జరుగుతుందని లేదా మరో పార్టీలో విలీనం చేయడం ఖాయమన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టులో కోట్ల అవినీతి జరిగిందని దానికి నిదర్శనం కిందిస్థాయి ఏఈ లే 200 కోట్ల అవినీతికి పాల్పడ్డట్టు ఆధారాలతో సహా బట్టబయలైందని తెలిపారు. సూర్యాపేట జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పటేల్ రమేష్ రెడ్డి పర్యాటక రంగంగా అభివృద్ధి కి కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లాకు 10 కోట్లతో ఉండ్రుగొండ పిల్లలమర్రి వంటి పర్యాటక రంగాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం పాటిస్తూ ఎస్సీ ల నుంచి 4 కి మంత్రులుగా చేయడంతో పాటు స్పీకర్ పదవి సైతం ఎస్సి కి కేటాయించిందని అదేవిధంగా డిప్యూటీ స్పీకర్ ఎస్టీల కేటాయించిందని తెలిపారు. 5 ఎమ్మెల్సీలను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సమస్త స్థానం కల్పించిందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వెలుగు వెంకన్న, జ్యోతి కరుణాకర్ వల్దాసు దేవేందర్, ఫరూక్, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్ బంటు చొక్కాయ్య, అంజయ్య, పిల్లల రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## కవి పరమేశ్వర్‌కు అరుదైన గౌరవం

### నంది అవార్డుతో సత్కారం.. మండల వ్యాప్తంగా అభినందనల వెల్లువ

పెద్దవంగర, జూన్ 18 (వాయిస్ టుడే): మహబూబాబాద్ జిల్లా, పెద్దవంగర మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి బిర్రు పరమేశ్వర్ తన అద్భుత కవితా ప్రతిభతో నంది అవార్డును కైవసం చేసుకున్నారు. హైదరాబాద్‌లోని చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రాంగణంలో ఇటీవల తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహించిన జాతీయ స్థాయి కవి సమ్మేళనంలో ఈ గౌరవం లభించింది.

ఈ సాహిత్య వేదికపై నూతన తరం భావాలకు ప్రతిధ్వనిగా పరమేశ్వర్ తన కవితా గానాన్ని వినిపించి, సాహిత్య ప్రియులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఆయన ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు, ఉత్తమ కవిగా ఎంపిక చేసి, ప్రముఖ సినీ నటి శ్వేత బసరాజ్ చేతుల మీదుగా నంది అవార్డుతో పాటు ప్రశంసాపత్రం, శాలువాతో ఘనంగా సత్కరించారు. బిర్రు పరమేశ్వర్‌కు ఈ అరుదైన గౌరవం దక్కడంపై వడ్డెకొత్తపల్లి గ్రామస్థులు, పెద్దవంగర మండల ప్రజలు, తోటి ఉద్యోగులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇది పరమేశ్వర్ కు లభించిన అరుదైన గౌరవంగా నిలిచిందని పలువురు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గోదావరి వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 17: గోదావరి వరదలు వల్ల ప్రజలకు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో గోదావరి వరదలపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మరియు భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రతి అధికారి వాహనంలో లైఫ్ జాకెట్లు,టార్చి లైటు, తాడు, హ్యాండ్ మైకు, అందుబాటులో ఉండాలన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఫ్లడ్ మేనేజ్మెంట్ ప్రణాళిక తయారు చేయాలని చెప్పారు. వరద ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ముంపుకు గురయ్యే వరకు వేచి ఉండకుండా ముందస్తుగానే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. వరదల నుండి ప్రజలను కాపాడేందుకు గ్రామస్థాయి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సన్నాహక సమావేశంలో దిశానిర్దేశం చేసిన అంశాల పట్ల అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. వరదల్లో చిక్కుకున్న వ్యక్తులను రక్షించేందుకు లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్లు, నాటుపడవలు, బోట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రానున్న మూడు నెలల వరకు అనగా అక్టోబర్ మాసం వరకు సరిపోను అన్ని రకాల నిత్యావసర వస్తువులు స్టాకు ఉంచాలని జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు. వరద ముంపు చర్యలు పర్యవేక్షణకు సెక్టోరియల్, జోనల్ అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. వరద యొక్క సమాచారాన్ని ప్రజలకు చేరవేసేందుకు ముంపు గ్రామాల ప్రజల ఫోన్ నెంబర్లును అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా పంచాయతీరాజ్, విద్యుత్తు శాఖ అధికారులు ముందస్తుగానే ముంపు గ్రామాల్లో పరిశీలన చేయాలని చెప్పారు. ముంపుకు గురయ్యే అవకాశాలున్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టి విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని చెప్పారు.

అత్యవసర సేవలకు హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవడానికి అనుగుణంగా హెలిప్యాడ్లు ఏర్పాటు చేయాలని రహదారులు భవనాల శాఖ అధికారులకు సూచించారు. అత్యవసర సేవలు కొరకు మొబైల్ సెట్లు వినియోగించేందుకు సెట్లు అందుబాటులో ఉంచాలని

చెప్పారు. గోదావరికి పై నుండి వచ్చే వరద సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేస్తుండాలని చెప్పారు. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు విషయంలో ప్రాధాన్యతలను తెలియచేయడంతో పాటు ఇబ్బందులు రాకుండా ముందస్తుగానే ఆయా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. కిన్నెరసాని వంటి ప్రాజెక్టులు గేట్లు ఎత్తు సమయంలో ప్రభావిత ప్రాంతాలకు ముందస్తుగా తెలియజేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

పునరావాస కేంద్రాల్లో ఆహారాన్ని తయారు చేసేందుకు వంట చేసే సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేయు చేయు విధంగా ఫ్లడ్ కంట్రోల్ రూము ఏర్పాటుతో పాటు మండల, జిల్లాస్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని చెప్పారు. వరదల సమయంలో గర్భిణి మహిళలు ఇబ్బందులు. పడకుండా ముందస్తు జాబితాను సిద్ధం చేసి సమీపంలోని ఆసుపత్రుల్లో చేర్పించు విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఈడీ క్యాలెండర్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. వైద్య శాఖ 108 అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని,సిబ్బందికి ప్రమాదం జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలు, ప్రాథమిక వైద్యం పై శిక్షణ నిర్వహించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.వరదల సమయంలో వాగులు, వంకలు పొంగి పొర్లుతుంటాయని ప్రజలు దాటే ప్రయత్నం చేయకుండా బారికేడింగ్ చేయాలని చెప్పారు. వాగులు దాటించడం వల్ల ప్రజలతో పాటు పశువులు కూడా ప్రమాదానికి గురయ్యే అవకాశాలున్నాయని, కాబట్టి ముందస్తుగానే సమాచారం ప్రజలకు చేరవేసి రక్షణ చర్యలు పాటించు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వరదల సమయంలో అత్యవసర వైద్యసేవలకు అంతరాయం లేకుండా మందులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పాము, తేలు కాటు వంటి విష జంతువులకు సంబంధించిన వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని, వ్యాక్సిన్ అందక ఎటువంటి ప్రాణ నష్టం జరిగినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వైద్యాధికారులకు తెలిపారు . సింగరేణి, కేటిపిఎస్, ఐటిసి, నవభారత్ తదితర సంస్థల రెస్క్యూ టీముల సేవలు వినియోగించుకునేందుకు జాబితా అందుబాటులో ఉంచాలని చెప్పారు. వర్షాకాలంలో పశువులు వ్యాధులకు గురికాకుండా టీకాలు వేయు కార్యక్రమాలను చేపట్టాలని పశుసంర్ధక అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో పశువులు ప్రమాదాలకు గురి కాకుండా వాటిని పెద్ద తాడుతో కట్టివేసించాలని దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. గుత్తికోయ ఆవాసాల్లో పర్యటించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. లయింగ్ ఏరియాల్లో నీటి నిల్వలు లేకుండా డ్రెయిన్లు పరిశు భ్ర పరచడం, డ్రైయిన్లు నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని చెప్పారు. విస్తా కాంప్లెక్సు, అశోక్ నగర్ నీటి నిల్వలు లేకుండా ఎత్తిపోసేందుకు మోటార్లును అందుబాటులో ఉంచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వరదనీరు నిల్వ లేకుండా వెళ్లేందుకు డ్రెయిన్లను పరిశు భ్రం చేయాలని చెప్పారు. నీటిపారుదల శాఖ పరిధిలో ఉన్న ప్రాజెక్టులు వాటి యొక్క గేట్ల మరమ్మత్తులను తక్షణమే పూర్తి చేయాలని, వాటి యొక్క పనితీరును పరిశీలించి నివేదిక తయారు చేయాలని ఆదేశించారు.ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని బ్లీచింగ్, సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని స్ప్రే చేయించాలని చెప్పారు. మంచినీరు సఫరాకు ఇబ్బంది రాకుండా చూడాలని నీటి వనరులు ముంపుకు గురైతే మంచినీటి సరఫరాకు ఇబ్బంది రాకుండా ప్రత్యాన్మయ చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. 73 అడుగులు గోదావరి వరదలు వచ్చినప్పటికీ ఎదుర్కొనే విధంగా అధికారులు తగిన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి మరియు పంచాయతీరాజ్ అధికారులు తమ పరిధిలోని లోవర్ బ్రిడ్జిలను గుర్తించి ప్రణాళికలు అందించాలని ఆదేశించారు. అన్ని లో లెవెల్ బ్రిడ్జిలు వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆగస్టు 15 లోపు తూర్పాక హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తిచేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పరిధిలోని మంజూరు అయిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నీటిపారుదల శాఖ అధికారులు కెనాల్, ప్రాజెక్టుల వద్ద సుబాబులు సిస్సు మొక్కలను విస్తృతంగా నాటాలన్నారు. అధికారులందరూ కార్య స్థానం విడిచి వెళ్లరాదని క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.విధి నిర్వహణలో అలసత్వం వలన ఏ ఒక్క ప్రాణ నష్టం జరిగినా సంబంధిత అధికారుల పైన కఠిన చర్యలు ఉంటాయని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.

అనంతరం ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ.. ధర్తీధన్ భాగీదారీ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గిరిజనులకు ఆధార్ కార్డ్ నమోదులు నవీకరణలు, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్ జారీ, జన్ ధన్ బ్యాంక్ ఖాతాలు తెరవడం, పి యం-కిసాన్ యోజన నమోదులు, పెన్షన్ పథకాల నమోదులు, స్కాలర్షిప్‌లు, బీమా పథకాలు, నైపుణ్య శిక్షణ, జీవనోపాధి కార్యక్రమాల నమోదు వంటి కీలకమైన ప్రభుత్వ సేవలను పొందేందుకు గ్రామం నివాస శిబిరాలను 15 రోజులపాటు నిర్వహించాలన్నారు. ఈ శిబిరాల ద్వారా అర్హత కలిగిన ఏ ఒక్క గిరిజన కుటుంబాన్ని వదిలిపెట్టకుండా అందరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ విద్యా సంస్థల్లో 50% ఫీజు రాయితీ

**జిల్లా వర్కింగ్ జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలి.**

**(TUWJ H 143 ) జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్.**

**కలక్టర్ ఆదేశాలతో సర్క్యులర్ జారీ చేసిన జిల్లా విద్యాధికారి.**

**ఉత్తర్వుల కాపీని టీయూడబ్ల్యూజే H 143 యూనియన్ కు అందజేసిన డీఈవో.**

వాయిస్ టుడే న్యూస్, జూన్ 17 మేడిపల్లి : 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను జర్నలిస్టుల పిల్లలు ప్రైవేట్, ఎయిడెడ్ విద్యా సంస్థల్లో 50% ఫీజు రాయితీని సద్వినియోగం చేసుకోవాలని టీయూడబ్ల్యూజే (%౧%-143) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్, ప్రధాన కార్యదర్శి ఉద్దండ వెంకట్ లు కోరారు. సోమవారం కలక్టర్ కార్యాలయంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ ఆధ్వర్యంలో యూనియన్ నేతలు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కలెక్టర్ స్పందించి సర్క్యులర్ జారీ చేయాలని డీఈఓ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అమరేందర్ మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా ప్రైవేట్ పాఠశాలల నుండి 50 శాతం స్కూల్ ఫీజు రాయితీ కల్పిస్తున్నామని, ఈ ఏడాది కూడా జిల్లా కలెక్టర్ కు చేసిన ప్రాతినిధ్యం మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అన్ని ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్లకు సర్కులర్ ఉత్తలు జారీ చేయడమే గాక ఫీజు రాయితీ అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు ఉత్తర్వుల కాపీని జర్నలిస్టు ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు నాగేంద్ర బాబు,శ్రీరాములు ,కిషోర్,నవీన్ చారి,రఘు,అరుణ్,శ్రీధర్,బుచ్చిరెడ్డి, మజీద్ తదితరులు పాల్గొన్నారు.



## భూభారతి రెవెన్యూ సదస్సులు

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి: తహసీల్దార్

ములుగు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం కింద మంగళవారం ములుగు మండల కేంద్రంలో తహసీల్దార్ షేక్ ఆరిఫా నాయకత్వంలో రెవెన్యూ సదస్సు నిర్వహించబడింది. ఈ సందర్భంగా రైతుల నుండి 73 భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించినట్లు ఆమె తెలిపారు. నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఉప తహసీల్దార్ వై. భవాని, ఆర్ఐ నరసింహులు, ఇతర సిబ్బంది సమక్షంలో 13 అప్లికేషన్లు స్వీకరించారు. భవిష్యత్‌లో నిర్వహించబోయే సదస్సులను రైతులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సూచించారు.





## పాలకుర్తి ప్రగతి పథం వైపు

### ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

### ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

పెద్దవంగర, జూన్ 18 (వాయిస్ టుడే): చరిత్రకు నెలవైన పాలకుర్తి నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు తాను కట్టుబడి ఉన్నానని యువ, డైనమిక్ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఉద్ఘాటించారు. మంగళవారం పెద్దవంగర మండలంలోని వివిధ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకై రూ. 1.12 కోట్ల సీఆర్ఆర్ నిధులతో శంకుస్థాపన చేసిన అనంతరం, పోచారం నుండి వడ్డెకొత్తపల్లి గ్రామానికి రూ. 3.95 కోట్ల భారీ వ్యయంతో నిర్మించనున్న ప్రధాన రహదారి నిర్మాణానికి స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు బానోత్ సీతారాం నాయక్‌తో కలిసి ఆమె భూమి పూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అభివృద్ధి అనేది ఆచరణలో కనిపించాలని, మాటలకే పరిమితం కారాదని ఆమె పేర్కొన్నారు. చేపట్టిన ప్రతి పని అత్యున్నత నాణ్యతతో, వేగంగా పూర్తి కావాలన్నదే తమ ఆకాంక్ష అని, ఇందుకోసం సంబంధిత అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని ఆమె ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ముద్దసాని సురేష్, జాటోత్ నెహ్రూ నాయక్, బానోత్ గోపాల్ నాయక్, బొమ్మరబోయిన రాజు యాదవ్, తోటకూర శ్రీనివాస్, కారుపాటి లక్ష్మయ్య, బీసు హరికృష్ణ, మద్దెల యాకన్న, కాలేరు కరుణాకర్, ఈదురు సత్యనారాయణ, పులి గుజ్జ శ్రీధర్, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వెరిటాస్ సైనిక్ స్కూల్‌లో విజేతల సన్మానోత్సవం

ములుగు: వెరిటాస్ సైనిక్ స్కూల్‌లో మంగళవారం జరిగిన ప్రత్యేక సన్మాన కార్యక్రమంలో, అంతర్జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలో బంగారు పతకం సాధించిన సహస్రా సాన్వి (5వ తరగతి), హెచ్.పి.ఎస్. కప్ స్విమ్మింగ్ పోటీలో స్వర్ణ పతకం గెలుచుకున్న అఖిల్ (7వ తరగతి) లను స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా స్కూల్ ఛైర్మన్ శేషారెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థుల ప్రతిభాపాటవాలకి ఈ విజయాలు నిదర్శనం. క్రీడల్లో వారికి సరైన శిక్షణ, ప్రోత్సాహం అందించేందుకు మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాం," అని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. స్కూల్ తరఫున వారికి ప్రశంసాపత్రాలు, స్మృతిచిహ్నాలు అందజేశారు. ఈ విజయాలు విద్యార్థుల కృషి, పట్టుదలకి నిదర్శనంగా నిలిచాయని, భవిష్యత్తులో ఇంకా పెద్ద స్థాయిలో మెరగాలని అందరూ ఆకాంక్షించారు.

## కొత్తూరులో పోలీసుల ప్రజలతో పరస్పర చర్చ



ములుగు: ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తూరు గ్రామాన్ని గజ్వేల్ ఏసీపీ నరసింహులు, రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, ములుగు ఎస్ఐ విజయ్ కుమార్ కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో, యువతతో ముచ్చటించి సమస్యలు తెలుసుకున్నారు. ఏసీపీ నరసింహులు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో శాంతియుత వాతావరణం కొనసాగాలని, ఎలాంటి కలహాలకు దిగకూడదని సూచించారు. సీసీ కెమెరాలు గ్రామ రక్షణకు కీలకమని, వాటి ఏర్పాటు కోసం గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారులు పోలీసులకు సహకరించాలని కోరారు. సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, యువతను గమనించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఏవైనా అనుమానాస్పద చర్చలు, వ్యక్తులపై డయల్ 100 లేదా సైబర్ నేరాల కోసం 1930 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గుడుంబా, నాటు సారాయి, బెల్ట్ షాపులు నిషేధితమని గుర్తు చేస్తూ, ఎవరైనా చట్ట విరుద్ధ కార్యకలాపాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల రక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



## హైటెక్ ఆర్టికల్చర్ దిశగా కొత్త దారులు

### - ఉద్యాన విశ్వవిద్యాలయంలో రాష్ట్రస్థాయి సాంకేతిక సదస్సు

ములుగు: కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, ములుగు (సిద్దిపేట)లో ఉపకులపతి డాక్టర్ దండా రాజి రెడ్డి జ్యోతి ప్రజ్వలనతో రాష్ట్రస్థాయి పరిశోధన సాంకేతిక సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యాన పంటల వైవిధ్దీకరణను ప్రోత్సహిస్తూ, హైటెక్ ఆర్టికల్చర్ దిశగా పరిశోధనలు, ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని 12.94 లక్షల ఎకరాల నుంచి 20 లక్షల ఎకరాలకు విస్తరించాలన్నారు. గ్రామాల వారీగా సాంకేతిక, ఆర్థిక వనరులను పరిగణనలోకి తీసుకొని అవసరాల ఆధారంగా ఉద్యాన ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా. ఐపీ రెడ్డి, డా. ఎం. మనోహర్, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ చీనా నాయక్, డా. డి. లక్ష్మీనారాయణ, డాక్టర్ సురేష్ కుమార్, డా. ఎం. రాజశేఖర్, డాక్టర్ ఎన్. శ్రీనివాసన్, డా. విజయ తదితర అధికారులు పాల్గొన్నారు.